/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 16-2-2023 • సంపుటి:7 • సంచిక:42 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, గురువారం, తిథి: ఏకాదశి, ఉ.5.33 నుంచి రేపు ఉ.2.49 వరకు, నక్షత్రం: మూల, ఉ.12.46 నుంచి రా.10.52 వరకు, వర్జ్యం: ఉ.7.31-8.57 వరకు, దుర్ముహూర్తం: మ.12.07 నుంచి 12.53 వరకు, రాహుకాలం: మ.1.56-3.22 వరకు

పర్యావరణ సంక్షోభం..

## ఆ దేశాలకు మరణశిక్షే

ఐరాస చీఫ్ ఆందోళన

2



త్రిపురలో పోలింగ్‌కు

## సర్వం సిద్ధం

2



## రాష్ట్రాలు అంగీకరిస్తే జీఎస్టీ కిందకు పెట్రోల్

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమేనని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాష్ట్రాలు అంగీకరిస్తే వెంటనే వాటిని జీఎస్టీ కిందకు తీసుకొస్తామన్నారు. బుధవారం ఆమె పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులతో బడ్జెట్ అనంతర చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వస్తు, సేవల పన్ను పరిధిలోకి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చే అంశంపై అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ''రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరితేనే అది సాధ్యమవుతుంది'' అని తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గురించి నిర్మలమ్మ మాట్లాడుతూ..

..మిగతా 2లో

## దేవుడి దయతో
# మంచిరోజులొచ్చాయ్

- రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అండగా ఉంటాం
- దేశంలోనే అత్యంత వేగంగా రాష్ట్ర అభివృద్ధి
- ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో గత మూడేళ్లుగా మనమే నెంబర్ వన్
- స్టీల్ ప్లాంట్‌తో ఈ ప్రాంతం అభివృద్ధి
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన




కడప, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గత మూడేళ్లుగా ఏపీ నంబర్ వన్‌గా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. జేఎస్‌డబ్ల్యూ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ సమక్షంలో జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ళపల్లెలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి సీఎం జగన్ భూమిపూజ చేశారు. అనంతరం ఉక్కు పరిశ్రమ నమూనాను జగన్ పరిశీలించారు. పరిశ్రమ వివరాలు సీఎంకు జిందాల్ వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఏపీ అని సీఎం పేర్కొన్నారు. దేవుడి దయతో వైఎస్సార్ జిల్లాలో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సీఎం జగన్ అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎక్కువ మందిని పిలవలేకపోయామన్నారు. ఎప్పట్నుంచో కలలుగన్న స్వప్నం

..మిగతా 2లో

## తగ్గనున్న చమురు ధరలు

మరోసారి పన్ను తగ్గించే యోచనలో కేంద్రం?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ఇప్పటికే ఆకాశాన్ని తాకిన పెట్రోల్, డీజిల్ ధరల నుంచి వాహనదారులకు మరోసారి ఊరట లభించనుందా? చమురుపై విధిస్తున్న పన్నును కేంద్ర ప్రభుత్వం తగ్గించనుందా? అంటే అవుననే అంటున్నాయి సంబంధిత వర్గాలు. ద్రవ్యోల్బణం కట్టడికి చమురు సహా కొన్నింటిపై పన్నులు తగ్గించే అవకాశం ఉందని 'రాయిటర్స్' పేర్కొంది. విశ్వసనీయ వర్గాల నుంచి వచ్చిన సమాచారాన్ని ఉటంకించింది. అయితే, ఫిబ్రవరి ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా వెలువడ్డాక ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.దేశంలో ద్రవ్యోల్బణం కట్టడికి కొన్నాళ్లుగా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ కృషి చేస్తున్నాయి. గతేడాది మే నెలలో పెట్రోల్‌పై 8 రూపాయలు, డీజిల్‌పై 6 రూపాయలు చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. కొన్ని రాష్ట్రాలు సైతం వ్యాట్‌ను తగ్గించాయి. మరోవైపు ఆర్బీఐ రెపో రేటును పెంచుతూ వస్తోంది. దీంతో కొన్నాళ్లుగా ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. అయితే, జనవరి నెలకు తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు ఆలోచనలో పడేశాయి. డిసెంబర్ నెలలో 5.72 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం

..మిగతా 2లో

## మూడు రాష్ట్రాల్లో 60 చోట్ల ఎన్ఐఏ తనిఖీలు



న్యూఢిల్లీ: రెండు పేలుళ్ల కేసులకు సంబంధించి ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) ఏకకాలంలో 60 చోట్ల తనిఖీలు చేపట్టింది. కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు బుధవారం తెల్లవారుజామున ఎన్ఐఏ అధికారులు చేరుకొన్నారు. గతేడాది అక్టోబర్‌లో తమిళనాడులోని కోయంబత్తూరు, నవంబర్‌లో కర్ణాటకలోని మంగళూరులో జరిగిన బాంబు పేలుళ్లకు

..మిగతా 2లో

## ఎన్టీఆర్ పేరిట రూ.100 వెండి నాణెం

ముద్రణకు కేంద్రం నిర్ణయం

పురందేశ్వరిని కలిసిన మింట్ అధికారులు



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాల వేళ కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 వెండినాణెం ముద్రణకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ కుమార్తె, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి నుంచి మింట్ అధికారులు సలహాలు, సూచనలను స్వీకరించారు. ఎన్టీఆర్ పేరిట నాణెం తీసుకురావాలని కేంద్ర ఆర్థిక

..మిగతా 2లో

## 'నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం'

- ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన చెత్త సీఎం
- జగన్ విధానాలతో రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి
- సైకోను ఇంటికి పంపేందుకు పోరాడాలి
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- కాకినాడ జిల్లాలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం



కాకినాడ, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): సీఎం జగన్ ఇప్పుడు ప్రజల ఇళ్లపై నువ్వే మా నమ్మకం అని కొత్తగా స్టిక్కర్లు వేస్తాడట.. 'నువ్వే మా నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం' అని ప్రజలు అంటున్నారని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలకు ప్రధాన కారకుడైన వారే మీ నమ్మకం అంటూ స్టిక్కర్ వేస్తాడట అని ఎద్దేవా చేశారు. సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు వీర నారీమణుల్లా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో 'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన చెత్త సైకో ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. తన బిడ్డకు ఉద్యోగం వచ్చిందని ఏ తల్లైనా చెప్పగలదా అని ప్రశ్నించారు. జగన్రెడ్డి ఇచ్చే పది రూపాయలు మాత్రమే కనిపిస్తోంది కానీ, దోచుకునే రూ.50 గురించి తెలుసుకుంటే వైకాపా నేతల్ని మీ

..మిగతా 2లో

## అగ్నివీరుల నియామక పరీక్ష నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్, ఫిబ్రవరి 15: త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'అగ్నిపథ్' స్కీమ్ కింద నిర్వహించే అగ్నివీరుల నియామక పరీక్షకు నోటిఫికేషన్‌విడుదలైంది. ఈ పరీక్ష కోసం ఫిబ్రవరి 16 నుంచి మార్చి 15 వరకు దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జోన్ల వారీగా నోటిఫికేషన్లను వేర్వేరుగా విడుదల చేశారు. రెండు దశల్లో చేపట్టే ఈ ఎంపిక ప్రక్రియలో తొలుత ఆన్‌లైన్ కంప్యూటర్

..మిగతా 2లో

## మూడు నెలల్లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి చెక్!

- కాలుష్య కారక పరిశ్రమలపై సమగ్ర పర్యవేక్షణ
- 17 కేటగిరిల్లోని 305 పరిశ్రమల నుంచి రియల్ టైం డేటా
- రాష్ట్ర వ్యాప్తంగా నగరాల్లో గాలి కాలుష్యంపై అధ్యయనం
- రూ.42.90 కోట్లతో కాలుష్యంను నియంత్రించేందుకు చర్యలు
- బయో వేస్ట్ మేనేజ్ మెంట్‌పై యంత్రాంగం ప్రత్యేక దృష్టి




కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో... మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష

అమరావతి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): రాష్ట్రంలో నిషేధిత ప్రమాణాలతో కూడిన ప్లాస్టిక్ వినియోగాన్ని మూడు నెలల్లో పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర పర్యావరణ, శాస్త్రసాంకేతిక, ఇంధన, అటవీ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నగరంలో బుధవారం ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాలుష్యాన్ని

..మిగతా 2లో

## కడప స్టీల్ ప్లాంట్‌తో అభివృద్ధి దిశగా రాయలసీమ

ఎంపీ విజయసాయి రెడ్డి



విజయవాడ, ఫిబ్రవరి 15, మనం బ్యూరో: కపడ స్టీల్ ప్లాంటుకు బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన భూమి పూజ రాయలసీమ అభివృద్ధికి బలమైన పునాదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలను వెల్లడించారు. సున్నపురాళ్లపల్లెలో ప్లాంట్ నిర్మాణ పనులు జేఎస్ డబ్ల్యూ సంస్థ చేపట్టనున్నట్లు తెలిపారు. 8800 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న

..మిగతా 2లో

## పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

తప్పిన పెనుముప్పు



బీబీనగర్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727)కు పెను ముప్పు తప్పింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ సమీపంలో ఈ రైలు పట్టాలు తప్పింది. నాలుగు బోగీలు పట్టాల నుంచి పక్కకు జరిగాయి. దీంతో అందులోని ప్రయాణికులు

..మిగతా 2లో

మంచిమాట

జీవితం అంటే ఒక
సమస్య నుంచి మరొక
సమస్యకు ప్రయాణం
మాత్రమే. సమస్యలు లేని
జీవితమంటూ ఉండదు.

శుభోదయం

## విశాల ప్రయోజనాలతో మూడు రాజధానులు

మంత్రి ధర్మాన ప్రసాదరావు



అమరావతి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): మూడు రాజధానులు అంశం చాలా విశాల ప్రయోజనాలతో కూడుకున్నది అని తెలిపారు మంత్రి ధర్మాన ప్రసాదరావు.. గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. విభజన చట్టం ప్రకారం, శివరామకృష్ణ కమిటీ సిఫారసులనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.. గత ప్రభుత్వం రాజధాని నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్ట్ బుట్టదాఖలు చేసిందని ఆరోపించిన ఆయన.. పెట్టుబడులు అన్ని ఒకే ప్రాంతంలో పెడితే ప్రాంతాల మధ్య చిచ్చు రావడం సహజం అన్నారు.. అందుకే ఈ ప్రభుత్వం మూడు రాజధానులకు అనుగుణంగా

..మిగతా 2లో

## విశాఖను రాజధానిగా ఎవరూ కోరుకోవడం లేదు

రాజధాని విషయంలో మంత్రుల మధ్యే సఖ్యత లేదు

జనసేన నేత నాదెండ్ల మనోహర్



అమరావతి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): ఏపీ రాజధాని అంశంపై జనసేన నేత నాదెండ్ల మనోహర్ స్పందించారు. విశాఖను రాజధానిగా ఎవరూ కోరుకోవడంలేదని స్పష్టం చేశారు. విశాఖ రాజధాని అంశంపై ఉత్తరాంధ్రులకు నమ్మకం లేదని తెలిపారు. రాజధాని విషయంలో మంత్రుల మధ్యే సఖ్యత లేదని నాదెండ్ల విమర్శించారు. సీఎం జగన్‌ను చాలెంజ్ చేస్తున్నాం... దమ్ముంటే రాజధాని అజెండాతో ఎన్నికలకు వెళదాం రండి అని స్పష్టం చేశారు. ఇంత దౌర్భాగ్యపు పాలన ఎక్కడా చూడలేదని అన్నారు. విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలు పెట్టినంత మాత్రాన తమ జీవితాలు మారిపోతాయని ఉత్తరాంధ్ర ప్రజలు భావించడం లేదని తెలిపారు. రోడ్డు వేయలేని ఈ సీఎం

..మిగతా 2లో

## వికేంద్రీకరణే మా విధానం

వచ్చే ఎన్నికల్లో అదే నినాదంతో వెళ్తాం

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 'ఒక్కటే రాజధాని' వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చారు. వికేంద్రీకరణే వైకాపా విధానమని ఆయన తెలిపారు. అన్ని ప్రాంతాల ప్రజల ఆకాంక్షలతో వికేంద్రీకరణ అవసరాన్ని గుర్తించే గతంలో 3 రాజధానుల బిల్లు పెట్టామని గుర్తు చేశారు. ''మూడు రాజధానులకే వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి తేడా లేదు. కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ, శాసన రాజధానిగా అమరావతి, న్యాయ

..మిగతా 2లో

మనం



# పర్యావరణ సంక్షోభం.. ఆ దేశాలకు మరణశిక్షే

యూఎన్, ఫిబ్రవరి 15: వాతావరణ సంక్షోభం కొన్ని దేశాలకు మరణశిక్షగా పరిణమిస్తోందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం కారణంగా సముద్ర మట్టాలు వేగంగా పెరుగుతున్నాయని, ఇది సామూహిక వలసలకు దారితీసే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఐరాస భద్రతా మండలిలో జరిగిన చర్చ సందర్భంగా కీలక ప్రసంగం చేసిన గుటెరస్.. వాతావరణ సంక్షోభాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.''వాతావరణ సంక్షోభ పరిస్థితులతో సముద్ర మట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. లండన్ నుంచి లాస్ ఏంజిల్స్ వరకు.. బ్యాంకాక్ నుంచి బ్యూనస్ ఎయిర్స్ వరకు ఈ పరిణామాలు దాదాపు వంద కోట్ల మందికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సముద్ర మట్టాలు వేగంగా పెరుగుతుండటం.. సామూహిక వలసలకు దారితీసే ప్రమాదముంది. ఇప్పటికే కొన్ని దేశాల తీరప్రాంతాల్లో సముద్రమట్టాల పెరుగుదల సగటు రేటు కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉంది. ఇదిలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు శాశ్వతంగా కనుమరుగయ్యే అవకాశముంది'' అని గుటెరస్ హెచ్చరించారు.''ఉష్ణోగ్రతలు 2 డిగ్రీలు పెరిగితే.. సముద్ర మట్టాల పెరుగుదల రెట్టింపు ఉండే అవకాశముంది. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే బంగ్లాదేశ్, చైనా, భారత్, నెదర్లాండ్స్ వంటి దేశాలు ప్రమాదంలో పడినట్లే. ప్రతి ఖండంలోని ప్రధాన నగరాలు తీవ్ర పరిణామాలను చవిచూడాల్సి వస్తుంది'' అని గుటెరస్ హెచ్చరించారు. ఈ పరిస్థితులకు మూలకారణమైన పర్యావరణ సంక్షోభాన్ని తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని లేదంటే ముప్పు పొంచి ఉన్న దేశాలకు అది మరణ శిక్షలా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది ఐరాస ప్రపంచ పర్యావరణ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గత ఎనిమిదేళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో 1993తో పోలిస్తే సముద్ర మట్టాల పెరుగుదల రేటు రెట్టింపైందని ఆ నివేదిక వెల్లడించింది.

## త్రిపురలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

అగర్తలా, ఫిబ్రవరి 15: ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 60 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుండగా ఏర్పాట్లన్నీ పూర్తిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కిరణ్‌కుమార్ దినకర్రో వెల్లడించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ నేడు ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28.13లక్షల మంది ఓటర్లు ఉండగా.. 3,337 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వీటిలో 1,100 కేంద్రాలను సున్నితమైనవిగా.. 28 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్టు తెలిపారు.త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా-ఐపీఎఫ్‌టీతో కలిసి పోటీ చేస్తుండగా.. సీపీఎం-కాంగ్రెస్‌తో జట్టుకట్టి బరిలో నిలిచింది. ఇకపోతే, తిప్రా మోతా పార్టీ సొంతంగానే ఎన్నికల రంగంలోకి దూకింది. ఈ ఎన్నికల కోసం 31వేల మంది పోలింగ్ సిబ్బంది, 25వేల మంది కేంద్ర భద్రతా బలగాలను మోహరించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిషేధాజ్ఞలు విధించగా, ఇవి ఫిబ్రవరి 17న సాయంత్రం 6గంటలవరకు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు. ఆటంకాలు కలిగించే వ్యక్తులు ప్రవేశించకుండా అంతర్జాతీయ, అంతర్ రాష్ట్ర సరిహద్దులను మూసివేశారు. మొత్తం 28.13 లక్షల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 13.53లక్షల మంది మహిళా ఓటర్లే. ఈ ఎన్నికల బరిలో మొత్తం అన్ని పార్టీల నుంచి కలిపి 259మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో 20మంది మహిళా అభ్యర్థులే ఉన్నారు. భాజపా నేత, ముఖ్యమంత్రి మాణిక్ సాహా టౌన్ బర్డోవలి నుంచి బరిలో నిలవగా.. కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ ధన్పూర్ నుంచి భాజపా తరపున పోటీలో ఉన్నారు. ఇకపోతే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌధురి.. సబ్రూమ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేస్తున్నారు. తిప్రా మోతా అధినేత ప్రద్యోత్ దెబ్బర్మా ఎన్నికల బరిలో లేరు. 60 సీట్లకు గాను భాజపా 55 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. ఆ పార్టీ మిత్రపక్షం ఐపీటీఎఫ్ మిగతా చోట్ల బరిలో ఉంది. ఇదిలా ఉండగా, సీపీఎం 47 చోట్ల పోటీ చేస్తుండగా.. మిత్రపక్షం కాంగ్రెస్ 13 చోట్ల బరిలో ఉంది. తిప్రా మోతా పార్టీ 42 చోట్ల పోటీ చేస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 28 మందిని పోటీలో నిలపగా.. 58మంది స్వతంత్ర అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీజేపీ అత్యధికంగా 12మంది మహిళల్ని బరిలో నిలిపింది. అధికారం నిలుపుకోవాలని భాజపా తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా.. పూర్వ వైభవాన్ని సాధించేందుకు సీపీఎం తీవ్రంగా శ్రమిస్తోంది. ఆ దిశగానే అధికార, విపక్ష పార్టీలు ప్రచార హోరు కొనసాగించాయి. భాజపా తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు అనేకమంది ప్రముఖ నేతలు త్రిపురలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓట్ల లెక్కింపు మార్చి 2న జరగనుంది.

## రాష్ట్రాలు అంగీకరిస్తే.. జీఎస్టీ కిందకు పెట్రోల్

(మొదటిపేజీ తరువాయి)

''దేశవృద్ధి కోసం ప్రభుత్వ వ్యయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తాజా బడ్జెట్లోనూ మూలధన వ్యయాన్ని 33 శాతం పెంచి రూ.10లక్షల కోట్లకు చేర్చాం'' అని ఆమె తెలిపారు. ఇక, కేంద్ర విద్యుత్ సహా పలు రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను రాష్ట్రాలు కూడా అమలు చేసేలా ఒత్తిడి తీసుకొస్తున్నామన్నారు. దేశంలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉంటున్నప్పటికీ.. చాలా రాష్ట్రాల్లో వాటి ధరలు రూ.100 దరిదాపుల్లో, కొన్ని చోట్ల వంద పైనే ఉన్నాయి. ఇలా రికార్డు స్థాయిలో ఇంధన ధరలు పెరిగిపోవడంతో వీటిని జీఎస్టీ పరిధిలోకి తెచ్చి నియంత్రించాలనే కొంతకాలంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇందుకు కేంద్రం కూడా సుముఖత వ్యక్తం చేసినప్పటికీ.. ఇప్పటివరకు జీఎస్టీ మండలిలో దీనిపై ఎలాంటి ప్రతిపాదనలు చర్చకు రాలేదు. మరోవైపు పెట్రోల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపై రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తగ్గిపోతుందనే ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి.

## తగ్గనున్న చమురు ధరలు

(మొదటిపేజీ తరువాయి)

6.52 శాతానికి చేరింది. దీంతో ఆర్బీఐ మరోసారి పెంపు నిర్ణయం తీసుకోవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్బీఐ సిఫార్సులకు అనుగుణంగా కేంద్రం సైతం కొన్నింటిపై పన్నులు తగ్గించే అవకాశం ఉందని తెలుస్తోంది. పాలు, కూరగాయలు, మొక్కజొన్నలు, సోయాబీన్ ఆయిల్ వంటి ఆహార పదార్థాల ధరల రెక్కలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మొక్కజొన్నపై విధిస్తున్న దిగుమతి సుంకాన్ని తగ్గించాలని యోచిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై ప్రస్తుతం 60 శాతం బేసిక్ డ్యూటీ వర్తిస్తోంది. అలాగే చమురుపైనా మరోసారి ఊరట ఇచ్చే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని పేర్కొన్నాయి. దీనిపై అటు ఆర్థికమంత్రిత్వ శాఖ గానీ, ఆర్బీఐ గానీ స్పందించలేదు. అయితే, ఆర్బీఐ వైపు నుంచి ఎప్పటిలానే సిఫార్సులు అందాయని, మరో నెల (ఫిబ్రవరి) ద్రవ్యోల్బణం లెక్కలు కూడా వచ్చాక దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

## ఎన్టీఆర్ పేరిట రూ.100 వెండి నాణెం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరానని ఈ సందర్భంగా పురందేశ్వరి చెప్పారు. నిర్మలా సీతారామన్ వ్యక్తిగతంగా చొరవ తీసుకున్న నేపథ్యంలో మింట్ నుంచి ఆమోదం వచ్చిందని.. సంబంధిత అధికారులు 3 ఫొటోలను పరిశీలించారని తెలిపారు. నాణెం రూపకల్పన ప్రొసీజర్‌కు నెలరోజుల సమయం పడుతుందని.. ఆ తర్వాతే విడుదల చేస్తారని ఆమె వివరించారు. తన తండ్రి ఆశీర్వాదం వల్లే ఇది సాధ్యమైందని.. దీన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు పురందేశ్వరి చెప్పారు.

# దేవుడి దయతో మంచిరోజులొచ్చాయ్

(మొదటిపేజీ తరువాయి)

ఈ స్టీల్ ప్లాంట్. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని వైఎస్సార్ కలలుగన్నారు. వైఎస్సార్ మరణంతో ఈ ప్రాంతాన్ని ఎవరూ పట్టించుకోలేదని సీఎం అన్నారు. ''రూ.8,800 కోట్లతో 3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి అవుతుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్లాంట్ రావడం కోసం కష్టపడాల్సి వచ్చింది. అయినప్పటికీ దేవుడి దయతో మనకు మంచి రోజులు వచ్చాయి. స్టీల్ ప్లాంట్ వస్తే ఈ ప్రాంతం స్టీల్ సిటీ తరహాలో అభివృద్ధి చెందుతుంది. గండికోట రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైపులైన్ ద్వారా నీటి సరఫరా అవుతుంది. తొలి విడతలో రూ. 3,300 కోట్లతో ఏటా 10 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది'' అని సీఎం జగన్ అన్నారు.''రూ.700 కోట్లతో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నాం. 30 నెలల్లోపు స్టీల్ ప్లాంట్ తొలి దశ పూర్తవుతుంది. మొత్తం 30 లక్షల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో చుట్టుపక్క అనుబంధాల రంగాలు అభివృద్ధి చెందుతాయి. చదువుకున్న మన పిల్లలకు మన ప్రాంతంలో ఉపాధి లభిస్తుంది. 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం కూడా తెచ్చాం'' అని సీఎం జగన్ అన్నారు. ఈ పరిశ్రమ స్థాపనకు



తొలుత 2007 జూన్ 10న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అనంతరం 2018 డిసెంబరు 27న అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం జగన్ 2019, డిసెంబరు 23న ఒకసారి శంకుస్థాపన చేశారు. తాజాగా ఇవాళ మరోసారి భూమిపూజ చేయడం గమనార్హం.

# మూడు రాష్ట్రాల్లో 60 చోట్ల ఎన్ఐఏ తనిఖీలు




(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. వీటిల్లో కొండుంగయూర్ (తమిళనాడు), మన్నాడి (కేరళ) కూడా ఉన్నాయి.గతేడాది అక్టోబర్ 23వ తేదీన కోయంబత్తూరులోని కట్టాయ్ ఈశ్వరన్ దేవాలయం వద్ద కారు బాంబు పేలింది. ఈ ఘటనపై అదే నెల 27న ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే ఈ కేసులో 11 మంది నిందితులను తమిళనాడు పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. కారు బాంబు పేలిన సమయంలో జమేష ముబీన్ అనే నిందితుడు మరణించాడు. ఇతడు ఐసిస్‌కు విధేయతను ప్రకటించన తర్వాతే కారుబాంబు పేలుడుకు పాల్పడినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. ఈ కేసులో అరెస్టైన నిందితులు నేర పూరిత కుట్రలో భాగంగానే అసనూరు, కదంబూరులోని సత్యమంగళం అడవుల్లో భేటీ అయ్యారని. దీనిలో ఉమర్ ఫరూక్, జమేష ముబీన్, మహమ్మద్ అజరుద్దీన్, షేక్ హిదాయతుల్లా సోన్ఫర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఉగ్రకార్యకలాపాలకు పాల్పడాలని నిర్ణయించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది. గతేడాది నవంబర్‌లో మంగళూరులోని ఓ ఆటోరిక్షాలో కుక్కర్ బాంబు పేలింది. దీనిపై డిసెంబర్‌లో ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. మహమ్మద్ సారిక్ అనే వ్యక్తి బాంబును తీసుకెళుతున్నట్లు గుర్తించారు. మత ఘర్షణలను రెచ్చగొట్టడానికి ఈ బాంబును తీసుకెళుతున్నట్లు భావిస్తున్నారు. అతడికి ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. అతడు సయ్యద్ యాసిన్, మునీర్ అహ్మద్ అనే వ్యక్తులను కూడా ఐసిస్‌లో చేర్పించినట్టు సమాచారం.

## అగ్నివీరుల నియామక పరీక్ష నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

బేస్డ్ రాత పరీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత రిక్రూట్మెంట్ ర్యాలీ చేపట్టి అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఏప్రిల్ 17నుంచి అగ్నివీర్ ప్రాథమిక అర్హత పరీక్ష జరగనుంది. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు అగ్నివీరులుగా ఎంపిక చేయనున్నారు. అగ్నివీరులుగా చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. అభ్యర్థుల ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని.. ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే దళారుల్ని నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## విశాల ప్రయోజనాలతో మూడు రాజధానులు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది.. శివరామ కృష్ణ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఈ ప్రభుత్వం మూడు రాజధానుల అమలుకు సిద్ధం అయ్యిందన్నారు.. మూడు ప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యం అయిన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి ధర్మాన ప్రసాదరావు.

### వికేంద్రీకరణే మా విధానం

రాజధానిగా కర్నూలు ఉంటాయి. వీటిని మేం మూడు రాజధానులు అనే పిలుస్తాం. బెంచ్ కాదు.. హైకోర్టు మొత్తం కర్నూలుకే వస్తుంది. అసెంబ్లీ అమరావతిలో ఉంటుంది.. అందుకే శాసన రాజధాని అంటున్నాం. ఒకసారి సమావేశాలే గుంటూరులో జరుగుతాయని బుగ్గన ఏ సందర్భంలో అన్నారో తెలియదు. ఆయన వ్యాఖ్యలపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. రాజధానుల వ్యవహారం ప్రస్తుతం న్యాయస్థానంలో నడుస్తోంది. మేం అసెంబ్లీలో, సుప్రీంకోర్టులో చెప్పే వాదనే ప్రధానమైంది. ప్రభుత్వం కోర్టులో వినిపిస్తున్న విషయాన్నే బుగ్గన చెప్పారు. వచ్చే ఎన్నికలకు వికేంద్రీకరణపైనే వెళ్తాం'' అని సజ్జల వ్యాఖ్యానించారు.

## స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వేర్వేరు విభాగాల్లో 5,204 స్టాఫ్‌నర్సు పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ వైద్య ఆరోగ్య సేవల నియామక సంస్థ (టీఎంహెచ్ఎస్ఆర్బీ) ఇటీవల నియామక ప్రకటనను విడుదల చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పణకు తుది గడువును తొలుత ఫిబ్రవరి 15న సాయంత్రం 5 గంటలుగా ప్రకటించారు. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టీఎంహెచ్ఎస్ఆర్బీ ఈ గడువును ఫిబ్రవరి 21 వరకు పొడిగించింది.దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు చేసుకోవడానికి అవకాశాల్లేవని టీఎంహెచ్ఎస్ఆర్బీ వెల్లడించింది. రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పరీక్షలో అన్నీ బహుళ ఐచ్ఛిక (మల్టీపుల్ ఛాయిస్) ప్రశ్నలే ఉంటాయి. ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే ఒప్పంద, పొరుగు సేవల విధానంలో పనిచేస్తున్న అభ్యర్థులకు వెయిటేజీ ఇవ్వనున్నారు. వీరికి వేతనం స్కేలు రూ.36,750-1,06,990గా పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్లు అన్నీ కూడా వర్తిస్తాయి. స్థానిక అభ్యర్థులకు 95% రిజర్వేషన్ ఉంటుంది.

# కడప స్టీల్ ప్లాంట్‌తో అభివృద్ధి దిశగా రాయలసీమ

(మొదటిపేజీ తరువాయి)

స్టీల్ ప్లాంట్ మొదటి దశలో 3300 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. 30 టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు కానున్న స్టీల్ ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 25000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.

### రాష్ట్రంలో 20 టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు

టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటుతో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పర్యాటకులు, భక్తులకు భద్రత మరింత పటిష్టం కానుందని విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేర్వేరు పర్యాటక స్థలాలు, ఆధ్మాత్మిక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సీఎం జగన్ వర్చువల్ విధానంలో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ప్రారంభించారని అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుబంధంగా కియోస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణలతో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది అన్నారు.

### పౌర విమానయాన రంగంలో ఉజ్వల భవిష్యత్

భారతదేశంలో పౌర విమానయాన రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఎయిర్ బస్ నుంచి 250 విమానాల కొనుగోలుకు టాటా గ్రూపు కుదుర్చుకున్న ఒప్పందమే ఇందుకు నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. అన్ని రకాల విమానాలు మెయింటెనెన్స్, రిపేర్, ఆపరేషన్ లకు సంబందించి ప్రపంచంలోనే అతిపెద్ద కేంద్ర బిందువు కాగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఆయన అన్నారు.

# 'నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం'

(మొదటిపేజీ తరువాయి)

ఇంటి దరిదాపుల్లోకి కూడా రానివ్వరన్నారు. ఏమారితే ప్రజల ముఖాలకు కూడా రంగులు వేసే వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. జగన్రెడ్డి విధానాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందని విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబుకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. క్రేన్ ద్వారా ప్రతి సెంటరులో భారీ గజమాలలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. మధురపూడి ఎయిర్‌పోర్టు నుంచి బూరుగుపూడి, కోరుకొండ మీదుగా గుమ్మళ్లదొడ్డికి చేరుకున్న చంద్రబాబుకు మహిళలు హారతులు పట్టారు. టీడీపీ నేతలు చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తాం..

పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్వాసితులకు సంబందించి వెయ్యి ఎకరాల పరిహారాన్ని బోగస్ పట్టాలతో వైకాపా నేతలు కొట్టేస్తున్నారని ఆరోపించారు. దీనిపై తెలుగుదేశం అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ జరిపిస్తుందని తెలిపారు. ప్రజాధనాన్ని హారతి కర్పూరంలా మింగేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల భూములు సర్వే చేసి.. జగన్ తన బొమ్మలు వేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వైకాపా పని అయిపోయిందని, ఇక గెలిచే అవకాశం లేదని దుయ్యబట్టారు.

## విశాఖను రాజధానిగా ఎవరూ కోరుకోవడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న రాజధానిని ఉద్ధరించలేకపోతున్నారని నాదెండ్ల మనోహర్ ఎద్దేవా చేశారు. 'నేను విశాఖ వెళ్లిపోతున్నానని సీఎం అంటారు. ఒక మంత్రి విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధాని అంటారు. ఉత్తరాంధ్రకు చెంది ఓ మంత్రి ప్రత్యేక రాష్ట్రం కావాలంటాడు. ఈ విధంగా మీ రాజకీయ లబ్ది కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడతారా?' అంటూ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉన్నవాళ్లయితే అమరావతితో పాటు విశాఖ, కర్నూలును ఒకే రీతిలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి ఒక్కటే ఏపీ రాజధాని అనేది జనసేన విధానమని స్పష్టం చేశారు.

## సరకు రవాణాలో దక్షిణమధ్య రైల్వే రికార్డు

### ప్రశంసించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. సరకు రవాణాలో సరికొత్త రికార్డును సాధించిన నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే చేసిన ట్వీట్‌పై ఆయన స్పందించారు. ఈ రికార్డు సాధించడం మంచి పరిణామమని కొనియాడారు. ఆర్థికాభివృద్ధికి ఇది శుభసూచకమని పేర్కొన్నారు. ''సరుకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే మరో రికార్డును సొంతం చేసుకుంది. ఈనెల 10 నాటికి రూ.11,000 కోట్ల ఆదాయం ఆర్జించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఘనత సాధించింది'' అని దక్షిణ మధ్య రైల్వే ట్వీట్‌ను ప్రధాని రీట్వీట్ చేస్తూ ఇది శుభపరిణామమని ప్రశంసించారు.

### పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే ప్రమాదమేమీ లేదని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో కాజీపేట-సికింద్రాబాద్ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం రైల్వే సిబ్బంది ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.రైలు వేగం తక్కువగా ఉండటంతో ఎలాంటి ప్రాణహాని, గాయాలు కాలేదని.. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఎస్-1, ఎస్-4, జీఎస్, ఎస్ఎల్ఆర్ కోచ్లు పట్టాలు తప్పినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. పట్టాలు తప్పిన బోగీలను వేరు చేశామని.. అదే రైలులో ప్రయాణికులను పంపిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో 040-27786666 నంబరుతో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన నేపథ్యంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్నింటిని వివిధ రైల్వేస్టేషన్లలో నిలిపివేశారు.

# మూడు నెలల్లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి చెక్!

(మొదటిపేజీ తరువాయి)

వెదజల్లుతున్న పరిశ్రమలపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు మంత్రి పెద్దిరెడ్డి. మానవాళికి హాని కలిగించేలా, పర్యావరణంకు విఘాతం ఏర్పడేలా కాలుష్యంను విడుదల చేస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆయా పరిశ్రమలు వ్యర్థాలను నేరుగా బయటకు విడుదల చేయకుండా, వాటిని శుద్ధిచేసి, హానికర రసాయనాలను పూర్తిగా తొలగించిన తరువాతే బయటకు వదిలేలా చూడాలని కోరారు. అందుకు అవసరమైన వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ లను పరిశ్రమలు సిద్దం చేసుకోవాలని అన్నారు.

### దాదాపు రూ.20.30 కోట్ల జరిమానా

రాష్ట్ర వ్యాప్తంగా 17 కేటగిరిల్లోని 307 పరిశ్రమలు ఇప్పటికే అ్క ౖఇఆ పరిధిలో నిత్యం కాలుష్య నియంత్రణ ప్రమాణాలపై ఆన్ లైన్ ద్వారా సమాచారంను అందిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల ఏ పరిశ్రమలో అయినా కాలుష్యం ప్రమాణాలకు భిన్నంగా వెలువడితే వెంటనే పీసీబీ అధికారులు సదరు పరిశ్రమలను అప్రమత్తం చేయడానికి వీలవుతోందని తెలిపారు. ఇదే విధానాన్ని అన్ని పరిశ్రమలకు వర్తింపచేయాలని అన్నారు. ఇప్పటికే ఇండస్ట్రియల్ పొల్యూషన్ మానిటరింగ్, హజార్డ్ వేస్ట్, బయోవేస్ట్, ఈ-వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్, బ్యాటరీ వేస్ట్, ఫ్లైయాష్ విభాగాల్లో పీసీబీ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రమాణాలను పాటించని సంస్థలపై జరిమానాలు విధించడం, నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఇప్పటివరకు దాదాపు రూ.20.30 కోట్లను జరిమానాలుగా విధించడం జరిగిందని వెల్లడించారు.జాతీయ స్థాయిలో గ్రీన్ ట్రిబ్యునల్, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో ఏపీ పీసీబీ పనిచేస్తోందని అన్నారు. వివిధ కేటగిరిల్లోని వ్యర్థాల నిర్వహణపై ఎప్పటికప్పుడు జాతీయ సంస్థలకు నివేదికలను సమర్పిస్తున్నామని అన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై నేరుగా స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపిస్తోందని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సైతం టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి, ప్రమాణాలు పాటించని సంస్థలపై తనిఖీలను ముమ్మరంగా కొనసాగిస్తోందని పేర్కొన్నారాయాన.నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్(ఎన్ క్యాప్) కింద రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో గాలి కాలుష్యంను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర, జోనల్, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి గాలి కాలుష్యంపై పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఐఐటి తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీ, ఎన్ఎఆర్ఎల్, సిఎస్ఐఆర్, ఎన్ఇఇఆర్ఐ, ఐఐటి మద్రాస్ ల ద్వారా రాష్ట్రంలోని పలుచోట్ల గాలి కాలుష్యంపై అధ్యయనం జరుగుతోందని అన్నారు. హాట్ స్పాట్ లను గుర్తించడం, కాలుష్యానికి కారణాలను పరిశీలించి, వాటికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇప్పటికే 42.90 కోట్లతో పలు నగరాలు, పట్టణాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో బయో వ్యర్థాల నిర్వహణ సగ్రమంగా జరగాలని, బయోవేస్ట్ మేనేజ్ మెంట్ సంస్థలు ఇస్తున్న వివరాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చేపించే బయో వ్యర్థాలను నిర్ధిష్టమైన ప్రమాణాల మేరకు డిస్పోజ్ చేస్తున్నారో లేదో పరిశీలించే విధానాలను రూపొందించాలని కోరారు. ఈ సమీక్షలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీర్ శర్మ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, పిసిబి మెంబర్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకులకు కనిపించకుండా ఫ్లెక్సీలు చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



మైలవరం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): మైలవరం స్థానిక సెంటర్లలో రాజ్యాంగానికి విరుద్ధముగా జాతీయ నాయకుల ఫోటోలు కనిపించకుండా ఫ్లెక్సీలు వెలిశాయి, ఫ్లెక్సీలు కడితే ఒకరోజు రెండు రోజులు ఉండడం కామన్, కానీ నెలల తరబడి ఉండడం ఆశ్చర్యకరం. రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప నాయకులు మరియు జాతీయ నాయకులు కనిపించకుండా ఫ్లెక్సీలు కట్టడం ఆశ్చర్యకరం, సంబంధిత అధికారులు చూసి కూడా పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అని ప్రజలు బాధపడుతున్నారు, దీనిపై చర్యలు తీసుకొని ఫ్లెక్సీలు తొలగించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## వెల్వడం మహాశివరాత్రిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలి



మైలవరం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): ఏసీపీ రమేష్ మరియు జయప్రకాశ్‌రెడ్డిల బృందం తగు ఏర్పాట్లకు దగ్గరుండి పర్యవేక్షణ, మైలవరం మండలంలొ వెల్వడం గ్రామంలో మహా శివరాత్రి జరిగే ప్రాంగణమును పరిశీలించిన మైలవరం ఏసీపీ రమేష్, ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని




సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలి అని మైలవరం సిఐ రమేష్ కి , ఎస్ఐ శ్రీనుకి సూచించారు. అదేవిధంగా దేవస్థానం వారిని కూడా ఏర్పాట్లు గురించి దేవస్థానం గురువులను అడిగి తెలుసుకున్నారు, వీరితోపాటు జయప్రకాశ్ రెడ్డి , వెల్వడం వైఎస్ఆర్సిపి నాయకులు సొసైటీ అధ్యక్షులు తోట తిరుపతి రావు, ఎల్ బి ఆర్ సి కాలేజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, కుడుముల హనీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లె, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి....

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణయ్య...








మైలవరం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): చంద్రగూడెంలో మల్లెపూల తోటలు, మామిడి తోటలలో రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పి వి ఆంజనేయులు పర్యటించారు, రైతుల కష్ట ,నష్టాలు, పై ముచ్చటించారు. పంటల దిగుబడి ల గురించి అడిగి తెలుసుకున్నారు, పెట్టుబడులు పెట్టిన తిరిగి వచ్చే పరిస్తితి లేదని, నల్లి వల్ల మల్లె పూల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయిందని, పువ్వులు గులాబీకలర్ వచ్చి రాలిపోతున్నాయి అని మల్లే రైతు వాపోయాడు, మామిడి పరిస్తితి కూడా బాగోలేదని నల్లి, పుల్లవిరుపు, బూజు, ఆకు పై నల్లతెగులు వల్ల మాడిపోయి ఉన్నాయని రైతులు తెలిపారు, రైతుల పరిస్థితి అడిగి తెలుసుకున్న అనంతరం వి కృష్ణయ్య మాట్లాడుతూ రైతులపరిస్తితి అత్యంత దయనీయంగా ఉంది అని అన్నారు, రైతులకు అవగాహన కల్పించవలసిన అధికారులు అందుబాటులో ఉండే పరిస్తి తిలేదని, వారికి ఉండే అనుభవంతో సాగుచేస్తున్నారు, రైతు పూట గడవని పరిస్తితుల్లో ఉన్నారని, కూలీలకు కూడా అప్పులు చేసి డబ్బులు కట్టవలసి వస్తుంది ,ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేయటం రైతుకు అత్యంత కష్టంగా మారిందని ఆయన అన్నారు, తక్షణమే అధికారులు స్పందించి ప్రకృతి వైపరీత్యాల వల్ల, గాలి, తేమ, మంచు వలన విపత్తుల ఏర్పడిన సందర్భాలలో గాని 1998 లో భుపింద్ర సింగ్ ఉడా కమీషన్ రిపోర్ట్ ప్రకారం మామిడి కి .. ఎ'50 వేలు, మల్లె పూలతోటకు ఎకరాకు 1 లక్ష రూపాయలు ఇవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సుబ్బారావు, సీఐటీయూ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.


## గిరిమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 15, మనం న్యూస్: జీడిపాలెం గ్రామంలో గిరిజన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని గిరి మిత్ర ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం ఉదయ శ్రీను తెలిపారు. మన్యం ప్రాంతంలో గిరిజనుల ఆరో గ్యమే గిరిజన మిత్ర ఫౌండేషన్ లక్ష్యమని ఆయన అన్నారు.గిరిజన ప్రాం తంలో గుండె జబ్బులు, గర్భిణీలు, రక్తస్రావం, సామాన్య వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ వెంకటకృష్ణ వైద్య సేవలు అందించగా గ్రామ పెద్దలు, స్థానిక పాస్టర్ జాన్ రాజు, గిరి మిత్ర ఫౌండేషన్ సభ్యులు శ్రీను, రాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాపాలు తొలగించే పాతాళ భోగేశ్వరుడు





కలిదిండి, ఫిబ్రవరి 15, మనం న్యూస్: హరోం హర.. అని కీర్తించిన భక్తుల పాపాలు తొలగించి భోగభాగ్యాలు ప్రసాదించే శాంతమూర్తి శ్రీ పాతాళ భోగేశ్వరుడు. పాతాళం నుంచి ఉద్భవించిన ఈ స్వామి భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచాడు. కలిదిండి కి తూర్పు ఆగ్నేయంలో కొలువై ఉన్న ప్రాచీనమైన ఆలయం ఈ పాతాళ భోగే శ్వర స్వామి దేవాలయం. వేగిరాజు రాజరాజ చోళుని కుమారుడు రాజరాజ నరేంద్రుడి కాలంలో ఓ రైతు నాగలితో పొలంలో దుక్కి దున్నుతుండగా , నాగలి కర్ర తగిలి భూములో నుంచి రక్తం పారుతూ స్వయంభు లింగం బయటపడింది. అప్పుడు నుంచి ఆ లింగానికి గుడి కట్టి పూజలు చేయటం ప్రారంభించారు. లింగానికి ఒక వైపు విరిగి ఉండటంతో ఆ భాగాన్ని అతికించారని, ఇప్పటికీ అది అలాగే ఉందని భక్తులు చెబుతారు.అంతేకాకుండా ఇప్పటికి ఆ లింగం పై నీరు చెమరుస్తుంటుంది ఈ పురాతన ఆల యం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి పంచాయితీ కలిదిండి కి మూడు కిలోమీటర్లు దూరంలోనే భోగేశ్వరం గ్రామంలో పొలాల మధ్య ఉంది. మొదట్లో ఈ లింగాన్ని పొలాల నుంచి బయటికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించి చాలామంది విఫలమయ్యారు. స్వామి కొంతమంది భక్తులకు కలలో కనిపించి కోడి కూత రోకటి పోటు వినలేనని చెప్పటంతో లింగాకారం ఉద్భవించిన ప్రదేశం లోనేఅప్పటిగ్రామపెద్దలు ఆలయం నిర్మించారు.



### వింత గోల్పే కోనేరు

ఈ ఆలయంలో మరో విశిష్టత పంచ బుగ్గల కోనేరు. భక్తులు ఈ కోనేరులో దిగి 'హరహర'అంటే... 'బుడబుడ'మంటూ బుడగలు పైకి వస్తాయి.

### పవిత్రం... పాద దర్శనం

పూర్వం వర్షాకాలంలో ఒకరోజు స్వామి వారి నిత్యార్చనకు తీవ్రజాప్యం జరిగిందట . స్వామివారికి కోపం వచ్చి ధ్వజస్తంభం పైకి ఎక్కి అర్చకులు కోసం నిరక్షించారని, వారి రాకను గమనించి పైనుంచి దూకడంతో పాదాలు గుర్తులు పడ్డాయని పలువురు, భక్తులు చెబుతారు.ఈనెల 16 నుంచి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం భోగేశ్వర లంకలో కొలువై యున్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు కుఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ ఈవో తెలిపారు. ఈనెల 16న గురువారం ఉదయంమాఘ బహుళ ఏకాదశి శ్రీ విఘ్నేశ్వర పూజ, శ్రీ స్వామి వారి అమ్మవారి పెండ్లికొడుకు,పెండ్లి కుమార్తెను చేయుట. 17న మాఘ బహుళ ద్వాదశి శుక్రవారం రాత్రి ఒంటిగంట 20 నిమిషాలకు ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు శ్రీ అడివి వెంకట గంగాధర శర్మ, శ్రీమతి అలివేలు పుణ్య దంపతుల చేత శ్రీ స్వామివారి దివ్య కళ్యాణంనిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రికి పశ్చిమగో దావరి, ఇతర జిల్లా నుంచి లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుం టార ని ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలి పారు. కైకలూరు నియోజకవర్గ శాసనస భ్యులు దూలం నాగేశ్వరరావు మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలను ప్రారంభిస్తారని అన్నారు. విశిష్ట అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ, ధర్మాదా య శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ, ముఖ్య అతిథి ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ పాల్గొంటారన్నారు. డిప్యూటీ కమిషనర్ దేవదాయ శాఖ కాకినాడ మేడేపల్లి విజయ రాజు, జిల్లా దేవదాయ శాఖ అధికారి రంగా రావు,తనిఖీదారుసుధాకర్‌పాల్గొంటారు అన్నారు. ఆలయ ధర్మకర్తల మండలికమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేసేమన్నారు.



# ఘనంగా సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ...

- విజయవంతంగా క్యాన్సర్ కోసం ప్రజల్లోకి అవగాహన...

మైలవరం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): మైలవరం మండలం వెల్వడం గ్రామంలో హెల్త్ మేళ చంద్రాల పిహెచ్సి పరిధిలో ఉన్న వెల్వడం గ్రామంలో డాక్టర్ ఆర్ నరేష్, డాక్టర్ ప్రియాంక పర్యవేక్షణలో జరిగిన క్యాన్సర్ వ్యాధి గురించి మరియు సైకిల్ ఫర్ హెల్త్ ,సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్య లాభాలు కోసం ఎంపీపీ స్కూల్ పిల్లలతో ర్యాలీ చేయించడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుల్లో క్యాన్సర్ అనేది మన డైలీ లైఫ్ స్టైల్ హ్యాబిట్స్ ద్వారా రావడం ఎక్కువగా జరుగుతుంది, గ్రామ ప్రజలు క్యాన్సర్ ను ఎదుర్కొవడానికి జీవిత అలవాట్లు మరియు జీవిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని తెలియజేశారు. చిన్నతనం నుంచే విద్యారంగంలో పిల్లల వయస్సు నుండే తమ మంచి అలవాట్లతో క్యాన్సర్‌ను ఎదిరించవచ్చని ఆమె పేర్కొ న్నారు. యవ్వన




కాలంలో ఉన్న పిల్లలు మద్యపానం , ధూమపానం చేయకూడదు అని హేతువు పలికారు .గ్రామ సర్పంచ్ ధర్మరాజు మాట్లాడుతూ క్యాన్సర్ని ఎదిరిద్దాం – ఆరోగ్యంగా జీవిద్దాం ... అనే నినాదాన్ని క్లుప్తంగా వివరించారు. గ్రామంలో అందించుచున్న ఆరోగ్య సదుపాయాలన్నీ గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వెల్వడం కమ్యూనిటీ హెల్త్ వన్ సెంటర్లో ఆఫీసర్ కేజియా కుమార్ మాట్లాడుతూ సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ సందర్భంగా రోజు సైకిల్ తొక్కడం వల్ల మన అధిక బరువును తగ్గించుకోవచ్చు , అధికంగా గాలి తీసుకోవడం వలన ఊపిరితిత్తులు సామర్థ్యం పెరుగుతుంది. రోజు సైకిల్ తొక్కడం మనకు కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది . రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. కావున ప్రజలందరూ ప్రతిరోజు సైకిల్ తొక్కి మన ఆరోగ్యాలను కాపాడుకుందాం అని చెప్పారు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ టు ఆఫీసర్ సత్యవాణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతో ఉంది, రోజులు మారాయి కాబట్టి మంచి పోషక ఆహారాన్ని తీసుకోవాలి. క్యాన్సర్ హాస్పటల్ ఉండగా – భయమెందుకు దండగా ... అని భయాన్ని వీడుదాం ఆనందంగా జీవిద్దాం అని చెప్పారు . క్యాన్సర్ అవేర్నెస్ కోసం వివిధ నినాదాలతో పీహెచ్ ఎన్, రూతమ్మ ఏఎన్ఎం శాంతి మరియు ఆశా వర్కర్లు జ్యోతి, వరలక్ష్మి, ప్రశాంతి , రమణ, సైలజ, భాగ్యమ్మ ర్యాలీలో పాల్గొన్నారు. మరియు వెల్వడం ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలి

### ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్య పేట, ఫిబ్రవరి 15, మనం న్యూస్: విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్దేశించుకునే సమయంలో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని జగ్గయ్యపేట శాసన సభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని సీతారాంపురంలోని కొత్త కళ్యాణ మండపంలో జేఆర్సి విశ్వ భారతి మే గ ఫెస్ట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ జేఆర్సి విశ్వభారతి విద్యాసంస్థలు జగ్గయ్య పేట ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంతో విలువైన బహుమతులను అందజేస్తూ విద్యను ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని సామినేని ప్రశంసించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తి లాభాపేక్షతో కాకుండా నాణ్య మైన విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ సేవా భావంతో ముందుకు పోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సదుద్దేశంతో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని అమ్మ ఒడి విద్యా దీవెన వసతి దీవెన విదేశీ విద్య తదితర పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖల్ని మార్చివేసి విద్యారంగంలో అనేక సంస్కరణను చేపట్టారని సామినేని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పతకాలను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కె డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు విజయవాడ దుర్గ గుడి పాలకమండలి సభ్యులు నంబూరు రవి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుకొండ రాజు జెఆర్సి ప్రిన్సిపాల్ అబ్బులు విశ్వభారతి ప్రిన్సిపాల్ రమేష్ డైరెక్టర్ రాజు అధ్యక్షులు తిరుపతిరావు అప్పన ఉదయభాస్కర్ టి నరసింహారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం



కలిదిండి, ఫిబ్రవరి 15, మనం న్యూస్: భోగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని కలిదిండి మండల విస్తరణాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి పంచాయితీ పరిధిలోని భోగేశ్వర లంకలో కొలువైయున్న శ్రీ పార్వతీ సమేత భోగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి వెళ్లె రహదారులలో పంచాయితీ ఆధ్వర్యంలో జరుగుతున్న శానిటేషన్ ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్టి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శివరాత్రికి వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ పనులు శరవేగంగా చేయటం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి రాగాల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ మారుతి ప్రసన్న ఆధ్వర్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వీధిలైట్లు ఏర్పాటు చేయుట, శానిటేషన్‌పనులు,ఆల యానికి వెళ్లే రహదారులను నీటితో తడపటం వంటి పనులు సిబ్బందితో నిర్వహించటంజరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలోపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్




తాళ్లపూడి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): హెల్ప్ ఏజ్ ఇండియా అనే సంస్థ ద్వారా పూర్తి గా ఉచితం గా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ అద్వర్యం లో తాళ్ళపూడిలో నిర్వహిస్తోన్న విజన్ సెంటర్ ఇంచార్జి నాగరాజు తెలి పారు. సాధారణం గా ఉచిత పరీక్షలు, తెల్ల కార్డు వారికి ఉచిత ఆప రేషన్లు రాజేశ్వరి రామ కృష్ణన్ ఆసుపత్రి అద్వర్యంలో చేసే వారు. ఈ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ద్వారా కళ్ళజోళ్ళు, మందులు కూడా ఉచితంగా అంద చేస్తామని తెలిపారు.భాగంగా బుధవారం 24 మంది ని నిడదవోలు తరలించారు.డా.రాజుతొపాటు శ్రావణి, హరిబాబు, ప్రశాంత్, ప్రకాష్ పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ రాఘవేంద్ర



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15 మనం న్యూస్: జగ్గయ్య పేట పట్టణంలోని ఆరవ వార్డులో కాకాని నగర్ గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆర్టీసీ కాలనీ రహదారి చివరి వరకు సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులనుంచి సుమారు 15 లక్షల రూపాయలతో 320 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. జగ్గయ్య పేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను సహకారంతో జగ్గయ్య పేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పట్టణంలో పలు ప్రాంతాలలో ఇప్పటికే చాలా చోట్ల సిమెంటు రోడ్లను డ్రైన్లను ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో పలు వార్డుల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీనారాయణ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ పి రోశయ్య కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు కో ఆప్షన్స్ సభ్యులుఖాదర్ బాబు చిరంజీవి శ్యాంలక్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఫేషియల్ యాప్‌లో హాజరు నమోదు చేసుకోవాలి: ఎంఈఓ



గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 15, మనం న్యూస్ : ఉపాధ్యాయులు ఫేషియల్ యాప్ లో తమ హాజరును నమోదు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని కొత్తాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, టేకుల వీధి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్ ను, డైరీలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరును ఆన్లైన్లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ను అమలు చేసి బేస్ లైన్ టెస్ట్ లు నిర్వహించి, సబ్జెక్టులు వారీగా మార్కులను నమోదు చేస్తున్నారన్నారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన మీనువ్వ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు.విద్యార్థుల అభ్యసనాలు పరిశీలించి వెనుకబాటుగా ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజు గ్రుడ్డు ఇవ్వాలని, రోజు విడిచి రోజు విద్యార్థులకు చెక్కిలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ పాఠ్యాంశాలు

- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఐటీ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్
- నూతన కోర్సుల రూపకల్పనే లక్ష్యంగా ముందడుగు : నాగరాణి
- పాలిటెక్నిక్ బోధనలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుపై ప్రత్యేక కార్యశాల
- పరిశ్రమ ప్రతినిధులు, సీనియర్ అధ్యాపకుల మధ్య పూర్తి స్థాయి చర్చ




విజయవాడ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నూతన పాఠ్యాంశాలు సిద్ధం చేయనున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఐటి శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ అన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి సంయుక్త ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ బోధనలో నూతన పాఠ్య ప్రణాళిక ఆవశ్యకత, అమలుపై బుధవారం విజయవాడలో ప్రత్యేక కార్యశాలను నిర్వహించారు. పరిశ్రమ ప్రతినిధులు, ఇంజనీరింగ్ కళాశాలల విభాగాధిపతులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి పూర్తి స్థాయి చర్చ అనంతరం పలు సూచనలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సౌరభ్ గౌర్ మాట్లాడుతూ వాస్తవ పరిస్థితుల మేరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు శిక్షణ అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు తక్షణమే ఉపాధి లభించేలా పూర్తి స్థాయిలో పాఠ్యాంశాల మార్పుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. పరిశ్రమకు విద్యావ్యవస్థకు మధ్య ఉన్న స్వల్ప అంతరాన్ని అధిగమించేలా ప్రస్తుతం మేధో మధనం చేస్తున్నామన్నారు. సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు, రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు సైతం ఉద్యోగం సాధించటంలో అవాంతరాలు ఎదుర్కోవటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈపరిస్థితికి గల కారణాలు వెలికి తీసి పరిష్కారం కనుగోనే ప్రయత్నంలో భాగమే ప్రస్తుత కార్యక్రమం అన్నారు. ఈ నేపధ్యంలో పలు అంశాలు సమాలోచన దృష్టికి వచ్చాయని నాగరాణి వివరించారు. ప్రస్తుతం 40శాతంగా ఉన్న ప్రాక్టికల్స్ ను 50శాతానికి చేయాలన్న సూచన కీలకం అన్నారు.

పాఠ్య ప్రణాళిక రూప కల్పనలో నిరంతరం పరిశ్రమ వర్గాలకు చెందిన నిపుణుల భాగస్వామ్యం తీసుకోవటం, ఇతర రాష్ట్రాలలో ఉన్న సిలబస్ ను అధ్యయనం చేయటం, మారిన సిలబస్ కు అనుగుణంగా అధ్యాపకులకు శిక్షణ ఇవ్వటం, సకాలంలో పాఠ్యపుస్తకాల ముద్రణ వంటివి సమావేశంలో చర్చనీయాంశం అయ్యాయన్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి మోడల్ పాఠ్య ప్రణాళికను సైతం పరిగణనలోకి తీసుకుని విద్యార్థులకు మేలు చేకూరేలా 2023-2024 విద్యా సంవత్సరానికి నూతన పాఠ్య ప్రణాళిక సిద్ధం చేయటమే తమ ముందున్న ధ్యేయమన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్సుల సిలబస్ మార్పుతో పాటు, నూతన కోర్సుల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని తదనుగుణంగా వ్యవహరిస్తున్నామని నాగరాణి పేర్కొన్నారు. 5జి సాంకేతికత, త్రిడి ప్రింటింగ్, కోడింగ్ వంటి అంశాలకు ప్రస్తుతం డిమాండ్ ఉందని దానికి అనుగుణంగా పాలిటెక్నిక్ కోర్సులను రూపకఃల్పన చేస్తామన్నారు. శిక్షణ, ఉపాధి శాఖ సంచాలకురాలు లావణ్యవేణి మాట్లాడుతూ తగిన ప్రణాళికతో అధ్యయనం సాగిస్తే పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి సమస్య కాబోదన్నారు.

విభిన్న పరిశ్రమలు తమ వాస్తవ అవసరాలకు అనుగుణమైన సిబ్బంది కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మేఘా ఇంజనీరింగ్ ఏజిఎం నాసర్ వలి, టాటా మోటార్స్ హెడ్ రాజేంద్ర ప్రసాద్, ఎఫ్ ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ భవానీ శంకర్, టెక్ మహీంద్ర హెడ్ కిరణ్, ఓలా ఎలక్ట్రికల్ నుండి అరుణ్, విష్ణు కెమికల్స్ ఏజిఎం సురేష్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నుండి రమేష్, తటవర్తి అప్పరల్స్ ఎండి సుబ్బారావు, కుశలవ ఇండస్ట్రీస్ డైరెక్టర్ గోపాలరావు పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో సాంకేతిక విద్యా శాఖ సంయుక్త సంచాలకులు పద్మారావు, సాంకేతిక విద్యా బోర్డు కార్యదర్శి విజయ భాస్కర్, సంయిక్త కార్యదర్శి జానకిరామ్ , ఉప సంచాలకులు రామకృష్ణ, కళ్యాణ్, సంయిక్త కార్యదర్శి నారాయణ రావు, ఉప కార్యదర్శి లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రజలు శుభ్రత పాటించాలి



పోడూరు, ఫిబ్రవరి 15, మనం న్యూస్: పోడూరు మండలం పోడూరు గ్రామంలో సర్పంచ్ సువర్ణ రాజు దగ్గరుండి పంచాయతీ కార్మికులు చే కచ్చ డ్రైన్లు, తడి ప్రదేశాలు , అపరిశుభ్రమైన పరిసరాల్లో, అదేవిధంగా పెద్ద పేట గరగలమ్మ గుడి,బస్టాండ్, సంత మార్కెట్ ఏరియాలో, ముఖ్యంగా పోడూరు గ్రామ వ్యాప్తంగా దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణ రాజు మాట్లాడుతూ. గ్రామంలో ప్రజలందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తూ చెత్తాచెదారం,తడి ప్రదేశాలు లేకుండా చేసి, దోమలు పెరగకుండా చూడాలన్నారు. తద్వారా డెంగ్యూ మలేరియా వంటి రోగాల బారిన పడకుండా ఎవరికివారు ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని, ఇంటిదగ్గర చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉదయాన్నే పంచాయతీ వారు పంపించే గ్రీన్ వెహికల్స్ లో మాత్రమే చెత్తను వేసి పంచాయతీకి సిబ్బందికి సహకరించాలన్నారు. గ్రామ ప్రజలకు రోగాల బారిన పడకుండా దోమల మందు పిచికారి చేస్తున్న సర్పంచ్ సవర్ణ రాజుకి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తూరు వైస్ సర్పంచ్ నరేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరి, పిబ్రవరి 15, మనం న్యూస్: మండలం కొత్తూరు పంచాయతీ వైస్ సర్పంచ్ గాలి నరేంద్ర తల్లి గాలి చిన్నలమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తన స్వగ్రమానికి వెళ్లి పార్థీవ దేహాన్ని పులా మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వైస్ సర్పంచ్ తో మాట్లాడుతూ ఇలాంటి సమయంలోనే మనసు ధైర్యం చేసుకుని ఉండాలని సూచించారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాజీ వైస్ చైర్మన్ అప్పారావు స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల అరకు మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి బాబురావు మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్నా టీడీపీ యువ నాయకులు కొల్లో శ్యామ్ గుండన్న బిడ్డ లక్ష్మణరావు శ్యామ్ దుంబరి నాగేశవరరావు బిడ్డ దేముడు గార దేముడు బిడ్డ చిన్న దేముడు దూరియ నూకరాజు చటరీ వెంకటరమణ రాజు తదితులున్నారు.

## కల్లుపాకకి, పంచాయతీకి..

# ఏ విధమైన సంబంధం లేదు

**- కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

పోడూరు/ఆచంట, ఫిబ్రవరి 15, మనం న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం ఆచంట మండలం ఆచంట వేమవరంలో కల్లుపాకపీకితే ప్రజాపోరాటం తప్పదని ఏపి కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిత్తిగ నరసింహమూర్తి హెచ్చరించారు. గత 35 సంవత్సరాలుగా ఊరికి 2 కిలో మీటర్ల దూరంలో ఎవరికి అభ్యంతరం లేని ఆర్ అండ్ బి, రోడ్డుకి దూరంగా చిన్న కల్లు పాక వేసుకుని కల్లు అమ్ముకుంటున్న బొంతు పెద్దిరాజు భార్య మారమ్మ తో కల్లు పాక పీకేస్తామని పాలకులు బెదిరించటాన్నీ ఆయన తీవ్రంగా ఖండించారు. బొంత పెద్దిరాజు కుటుంబీకుల నుంచి అధికారపార్టీ కి చెందిన కట్టా సత్యవతి కంప్లైంట్ ఆరోపణతో కల్లు పాకను ఇవాళ లేదా రేపు పీకుతామనీ బెదిరించడం,పెద్దిరాజు తెలుగుదేశం పార్టీ వాడని ఆరోపించడం విరమించుకోవాలని అన్నారు. కాగా స్థానిక ఆచంట నియోజకవర్గం ఎంఎల్ఏ శ్రీరంగనాథరాజును నాలుగు సార్లు కలిసి పేదవాడి కల్లు పాకను పీకవద్దని విజ్ఞప్తి చేయగా గ్రామం సర్పంచి సమక్షంలో ఎవరికి అభ్యంతరం లేని పాకను పీకవద్దని ఎమ్మెల్యే చెప్పారని అయితే గ్రామ సర్పంచ్ జక్కం శెట్టి చంటి పాకను పీకివేసి చిన్న పాక వేద్దాం అని పిటీషన్ వేసిన కట్టా సత్యవతి ని సర్పంచ్ వెనకేసుకుని రావటం భావ్యం కాదు అని అన్నారు.

కల్లు అమ్ముకునే వారికి తెలుదేశం ముద్రవేసి ఉన్న పాకను పీకి వేసి చిన్న పాక వేద్దాం అని సర్పంచ్ చంటి రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నాడని, తీవ్రంగా విమర్శించారు. కల్లు అమ్ముకునే పెద్దిరాజు ఏరాజకీయ పార్టీవాడుకాదు కుటుంబాన్ని పోషించుకునేవాడని అన్నారు. గ్రామం సర్పంచి కి చేతనైతే పంచాయతీ ఏరియాలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కల్లుపాక పంచాయతీ కి ఏవిధమైన సంబంధం లేదు అన్నారు. పాక ఆర్ఆండ్బీ స్థలంలో ఉన్నదని. ఆర్ఆండ్బీకి పక్కన ఉన్న రైతాంగంనికి ఎటువంటి అభ్యంతరం లేదు అని తెలిపారు. గ్రాసర్పంచి పరోక్షంగా బొంతు పెద్దిరాజుకుటుంబాన్నీ అప్రతిష్ట పాలు చేయాలని చూడటం మంచిది కాదు అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో ఈ సర్పంచ్ పాలనలో పేదవాడిని రోడ్డప్రక్కన బ్రతకనీయ రని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఏపి కల్లుగీ సంఘం డివిజన్ కార్యదర్శి బొంతి శ్రీనివాస్ జిల్లా నాయకులు బొక్కా చంటి సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు సిఐటియు జిల్లానాయకులు పిల్లి ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం కౌరు సుబ్బారావు మామిడి చెట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## విజయవాడలో దళిత గిరిజన

# నేతలచే మనుస్మృతి దహనం

విజయవాడ టౌన్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): హైదరాబాద్ లోని హిమాయత్ నగర్లో కేశవ మెమోరియల్ హై స్కూల్ లో కులోన్మాదులు, హిందూ మతోన్మాదులు ఏర్పాటు చేసుకున్న..మనుస్మృతి..ప్రాచీన రాజ్యాంగం.. శిక్షాస్మృతి అనే పేరు తో గ్రంద అవిష్కరణ కార్యక్రమం నిర్వహించడాన్ని నిరసిస్తూ బుధవారం విజయవాడ లో తుమ్మలపల్లి కళా క్షేత్రం వద్ద ఉన్న డా అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మను స్మృతి నీ దహనం చేయండ0 జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు ఎప్పుడో మనుస్మృతి ధర్మాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1927, డిసెంబర్ 25 న డా.అంబెడ్కర్ గారు మను స్మృతి నీ దహనం చేసి, సమానత్వాన్ని సాధించేందుకు పోరాడారన్నారు. ఇప్పుడు మళ్లీ కుల ఉన్మాదుల అదే అధర్మాన్ని... మనుస్మృతి గ్రంధాన్ని ఆవిష్కరించడం రాజ్యాంగ వ్యతిరేకం. కుల పీడితుల ను ఇంకా అణచివేయాలని చేసే కుట్ర లో బాగ ఇది అని వివరించారు. మాడుగుల నాగపణిశర్మ ఇటువంటి ఆధర్మాలను ప్రచారం చేయటం మానుకొని , సమాజ మార్పుకు పని చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి అధర్మ కార్యక్రమాలు పెట్టే ధైర్యం చేయటం, రాజ్యాంగ వ్యతిరేకం కార్యక్రమానికి పూనుకోవడం అత్యంత దుర్మార్గమైన ప్రయత్నం అన్నారు దేశ ద్రోహం నేరం క్రింద వీరి పై కేసులు కట్టాలన్నారు. మొత్తం భారతీయ అసమానతల వ్యస్థలు, దళితుల, మహిళల మాన ప్రాణాలకు కళంకమని, ఆపదలను తెచ్చిపెట్టే, అంటరాని వ్యవస్థలను ప్రోత్సహించే మనుస్మృతి ని ప్రాచీన భారత రాజ్యాంగం పేరుతో ఇప్పుడు ఆవిష్కరించుకునే ప్రయత్నం, డా. అంబేడ్కర్ గారి నీ, అంటరాని కులాల పీడితులైన దళిత బహుజన ప్రజలను, మహిళలను, నభారత రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమాన పరిచయమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించటం లో గ్ర0ద ఆవిస్కర్త మాడుగుల నాగపణి శర్మ మరియు ఇతర బాధ్యులు పై పోలీస్ స్టేషన్ లోనూ, ఎస్ సి , ఎస్ టి , మహిళా, మానవ హక్కుల కమీషన్‌లలో పిర్యాదులు చేయండ0 జరుగతు ందన్నారు. కార్యక్రమంలో కేవీపీస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, నటరాజు, ది హెచ్ పి ఎస్ పేరయ్య, జర్నలిస్ట్ బి .నగేష్, డి బి ఎఫ్ కొసనం రాము, , గణేష్, సుదర్శనం, రమేష్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జగన్ నువ్వు 'మా నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం': మాజీ ఎమ్మెల్యే సౌమ్య



కంచికచర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): సీఎం జగన్ ఇప్పుడు ప్రజల ఇళ్లపై నువ్వే మా నమ్మకం అని కొత్తగా స్టిక్కర్లు వేస్తాడట.. 'నువ్వే మా నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం' అని ప్రజలు అంటున్నారని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలకు ప్రధాన కారకుడైన వారే మీ నమ్మకం అంటూ స్టిక్కర్ వేస్తాడట అని ఎద్దేవా చేశారు. సైకో జగన్ను ఇంటికి పంపేందుకు వీర నారీమణుల్లా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. కంచికచర్లలో' మంగళవారం జరిగిన ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి కార్యక్రమంలో సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ,ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన చెత్త సైకో ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. తన బిడ్డకు ఉద్యోగం వచ్చిందని ఏ తల్లైనా చెప్పగలదా అని ప్రశ్నించారు. జగన్రెడ్డి ఇచ్చే పది రూపాయలు మాత్రమే కనిపిస్తోంది కానీ, దోచుకునే రూ.50 గురించి తెలుసుకుంటే వైకాపా నేతల్ని మీ ఇంటి దరిదాపుల్లోకి కూడా రానివ్వరన్నారు. ఏమారితే ప్రజల ముఖాలకు కూడా రంగులు వేసే వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. జగన్రెడ్డి విధానాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందని ఆమె విమర్శించారు. ఇంకొకచర్లలోని వార్డుల్లో జరుగుతున్నప్పుడు సౌమ్యకు ప్రజల నుంచి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఆమెకు మహిళలు హారతులు పట్టారు. ప్రజల భూములు సర్వే చేసి .. జగన్ తన బొమ్మలు వేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వైకాపా పని అయిపోయిందని, ఇక గెలిచే అవకాశం లేదని ఎద్దేవా చేసారు. క్రమంలో మండల ప్రదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు నాయకులు .కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సందడి



గాంధీనగర్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): విజయవాడ బందర్ రోడ్ లో నూతనంగా బి ఎన్ ఆర్ జ్యువెలరీ షాప్ ను ప్రముఖ సినీ తార అనుపమ పరమేశ్వరన్ , టూరిజం సంస్కృతిక యువజన శాఖ మంత్రి ఆర్కే రోజా, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని లు ప్రారంభించారు. బుధవారం నాడు ఈ ప్రారంభోత్సవంలో వారు మాట్లాడుతూ బీఎన్నార్ జ్యూయలరీ లో అందరినీ ఆకర్షించే విధంగా ఆభరణాలు ఉన్నాయని తెలిపారు . అనుపమ పరమేశ్వరి మాట్లాడుతూ బీఎన్నార్ బ్రాండ్ అంబాసిడర్ గా తనని ఎంచుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ షోరూమ్ లో రకరకాల జ్యువెలరీ తనను ఎంతగానో ముగ్ధులను చేసిందని చెప్పారు . బిఎన్ఆర్ జువెలరీ యజమాని అరవింద్ మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన బంగారు ఆభరణాలు అందించటమే మా ధ్యేయమని చెప్పారు . బంగారు ఆభరణాలలో మాపై నూరు శాతం విశ్వాసం కస్టమర్లు ఉంచవచ్చని, అందరికీ నచ్చే వివిధ రకాల జ్యువెలరీ ఆభరణాలు మా దగ్గర అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



నల్లచెరువు, ఫిబ్రవరి 15, మనం న్యూస్: నల్లచెరువు మండల పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ భవ్య కిషోర్ బుధవారం తనిఖీ చేసారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు మండలంలో గల శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల గురించి ఎస్సై వరలక్ష్మి తో చర్చించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఈవైకేసి లు తగ్గించమన్నారు, వర్క్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు పోలీస్ స్టేషన్ ఆవరణమంతా పరిశీలించి ఎస్సై వరలక్ష్మి కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ సిఐ శివశంకర్ నాయక్, ఏ ఎస్సై హైదర్ వలి పాల్గొన్నారు.

## చిరుత దాడిలో జింక మృతి



మడకశిర, ఫిబ్రవరి 15, మనం న్యూస్: చిరుత దాడిలో జింక మృతి చెందిన సంఘటన రొళ్ల మండలంలోని హునిసేకుంట గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.హునిసేకుంట గ్రామ సమీపంలో చిరుత జింకపై దాడికి పాల్పడి జింకను చెంపేసిందన్నారు.ఈ సమాచారం తెలుసుకున్న చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భయబ్రాంతులకు గురైనట్లు వారు తెలిపారు.స్థానిక పశువైద్యాధికారిణి మాదవి పోస్టుమార్టం నిర్వహించగా స్థానిక ఆటవిశాఖ సిబ్బంది దహనం చేసారు. ఈ సందర్భంగా పారెస్ట్ అధికారి కుళ్లాయప్ప మాట్లాడుతూ రాత్రి వేళల్లో చిరుతలు సంచారం ఉండంతో రైతులు,గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనవసరంగా రాత్రి వేళల్లో ప్రజలు పారెస్ట్ పరిసర ప్రాంతాలలో తిరగకూడదన్నారు.

## మహిళలపై దాడుల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



ధర్మవరం, ఫిబ్రవరి 15, మనం న్యూస్: మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరి కట్టడంలో ప్రభుత్వం విఫలం అవుతోందని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి సాహెబ్బి, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు ముత్తుకూరి బీబీలు అన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు,వేధింపులు నిత్యకృత్యమయ్యాయని అందోళన వ్యక్తం చేశారు. మధ్యం,గంజాయి పోర్న్ వెబ్ సైట్స్ మహిళల అత్యాచారాలను, నేరాలను ప్రేరేపించే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో ఎన్టీఆర్ కట్టవద్ద మహిళలపై దారుణం జరిగిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో తెలుగుమహిళ నాయకురాళ్లు స్వర్ణ కుమారి, మీనాక్షి, వెంకటలక్ష్మి, జయలక్ష్మి, సుగుణ,యశోద, మాలతి, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

- **డీఈఓ సాయిరామ్**



అనంతపురం, ఫిబ్రవరి 15, మనం బ్యూరో: విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. సాయిరాం ఆదేశించారు.బుధవారం నగరంలోని ఇస్కాన్ లో పాఠశాలల విద్యార్థులకు భోజనం తయారు చేస్తున్న వంటగదిని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన , రుచికరమైన భోజనాన్ని అందించాలని ఇస్కాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. మూడు రోజుల్లో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. అదేవిధంగా కె. ఎస్. ఆర్. పాఠశాలను కూడా అయన తనిఖీ చేసి ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు? ఎంతమంది తినడం లేదన్నది ఆరా తీశారు. పలువురు విద్యార్థులు తినడం లేదన్న విషయాన్ని డిఇఓ స్వయంగా గుర్తించారు. ఇకనుంచి మంచి భోజనం అందిస్తామన్నారు. తాను కూడా గురువారం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తానని, అప్పటికి భోజనం బాగా లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని డి ఈ ఓ విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## ఎన్నికల కోడ్ పాటించకుంటే కఠిన చర్యలు

- **లేపాక్షి తహసీల్దార్ కె.బాబు**



లేపాక్షి, ఫిబ్రవరి 15, మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా లేపాక్షి మండలం లో ఎన్నికల కోడ్ ఖచ్చితంగా పాటించాలని రాజకీయ నాయకులకు మరియు అధికారులకు తహశీల్దార్ కె.బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల చిత్రాలకు ముసుగులు వేయడమే కాకుండా ఎక్కడ కూడా బ్యానర్లు కట్టరాదని సూచించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా దగ్గరుండి రాజకీయ నాయకుల చిత్రాలకు,విగ్రహములకు ముసుగులు వేయించారు.

# సచివాలయాల సిబ్బంది ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- **మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**


ధర్మవరం. ఫిబ్రవరి 15, మనం న్యూస్: సచివాలయాల సిబ్బంది ప్రజా సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున ఆదేశించారు. బుధవారం పట్టణంలోని జగజ్జీవన్ రామ్ నగర్ సచివా లయాన్ని అయన తనిఖీ చేశారు.సచివాలయ సిబ్బందికి సలహాలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది తమ విధులను బాధ్యతతో, సేవా భావంతో నిర్వహించాలన్నారు. సచివాలయానికి సమీపములో నివసిస్తున్న ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కరించబడుతున్నాయా? లేదా? అని ప్రశ్నించారు. ఎస్డిజి సహస్రాభివృద్ధి కార్యక్రమ పనులు వేగవంతంగా జరిగేలా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలన్నారు.ఆయుష్మాన్ భారత్ సర్వే ఎలా జరుగుతుందని, వాటి వివరాలను సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా సర్వేను త్వరితగతిన చేయాలని ఆదేశించారు. ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. గర్భవతులకు పౌష్టిక ఆహారం అందించడమే కాక వారికి రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలన్నారు..6-19 సంవత్సరాల మధ్య ఉన్న బాలబాలికలు ఎటువంటి పరిస్థితుల్లోను పాఠశాలల నుండి డ్రాప్ అవుట్ కాకుండా చూడాలన్నారు.0-5 సంవత్సరాల లోపు గల పిల్లల బరువు తగ్గకుండా చూడాలన్నారు.వారికి తగిన మార్గదర్శకాలు, సూచనలను అందించాలన్నారు.ఇటీవలే నూతన కాయగూరల మార్కెట్లో జరుగుతున్న సౌకర్యాల వివరాలను తెలుసుకుంటూ, చిన్న, పెద్ద వ్యాపారస్తులతో కాసేపు కమీషనర్ చర్చించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# భళారే భళా... బంగాళా..!

- **బంగాళదుంప సాగు భలే బాగు**
- **రైతు ఇంట.. సిరుల పంట**
- **కాసుల కురిపిస్తున్న దుంప**
- **ఆదర్శంగా రైతు ప్రభాకర్ నాయుడు**

ముదిగుబ్బ, ఫిబ్రవరి 16, మనం న్యూస్: వ్యవసాయ రంగంలో పట్టు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారు ఆ రైతు. ఆధునిక వ్యవసాయ ఉత్పత్తుల్లో తన సత్తా చాటి పలువురికి భరోసా ఇచ్చారు. తక్కువ పెట్టుబడి, శ్రమను పెట్టిన లాభదాయకమైన సాగు వైపు మొగ్గు చూపారు. కొద్ది పాటి పొలంలోనే సిరులు కురిపించి కొత్త మార్గాన్ని ఎంచుకుని అధిక దిగుబడి సాధించారు రైతు జాంపుల ప్రభాకర్ నాయుడు. వివరాల మేరకు ముదిగుబ్బ మండలం ఎస్. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఈయన, తనకున్న ఎకరా 20 సెంట్ల పొలంలో బంగాళదుంపలు సాగు చేశారు. ఇందుకోసం తన మిత్రుల సలహా మేరకు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ లో విత్తనాలను తెచ్చి సాగుచేసారు. ఇందుకు సుమారు రూ. 30వేల పెట్టుబడి వెచ్చించారు. అంతేకాకుండా పంటకు కావాల్సిన పలు రసాయనమందులు, పంటకోత కు, వ్యవసాయ కూలీలకు మరో రూ.40వేల రూపాయలను అదనంగా ఖర్చు చేశారు. ఇలా మొత్తం రూ.70 వేలు పెట్టుబడిగా పెట్టారు. సుమారు 75 నుండి 80 రోజుల సాగు కాలంలో బంగాళదుంప కోతకు వచ్చింది. బంగాళదుంపకు తమిళనాడు రాష్ట్రంలో మంచి గిరాకి ఉందని గ్రహించి గిట్టుబాటు ధరకు విక్రయించినట్లు రైతు ప్రభాకర్ నాయుడు వివరించారు. సుమారు రెండు టన్నుల దాకా దిగుబడి సాధించినట్టు వివరించారు. పంట మొత్తం 50 కిలోల బస్తాలు సుమారు 300 బస్తాల దాకా దిగుబడి వచ్చిందన్నారు. ముదిగుబ్బ మండలంలో ఎక్కడా కానీ ఈ పంట సాగు చేయలేదని, తాను తొలిసారిగా దుంపను సాగు చేసానని చెప్పుకొచ్చారు.



# విషపు ఎర వాడండి.. లద్దె పురుగు నివారించండి

- **జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్**



బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 15, మనం న్యూస్ : బుక్కరాయసముద్రం మండలములో జరుగుచున్న క్లస్టర్ స్థాయి పొలంబడిని చెన్నంపల్లి గ్రామములో పర్యవేక్షించిన జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ మేలైన వ్యవసాయ పద్ధతులను గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ గూర్చి రైతులకు వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రసుత సీజన్ లో వేరుశనగలో లద్దెపురుగు ఎక్కువగా ఉన్నదని రైతులందరు కేజీ బెల్లం పాకమునకు 10 కేజీ ల వరి తవుడును మరియు మోనోక్రోటోఫోస్ 200ఎంఎల్ ను కలిపి రాత్రి సమయములలో ఉంటలుగా చేసి పొలం యొక్క నాలుగు చివరల, మధ్యలో ఉంచి తిరిగి ఉదయం అవ్వగానే ఎరివేయాలని తెలిపారు. పొలం చుట్టూ నాలుగు సాళ్ళ జొన్న, సజ్జ, మొక్క జొన్న వేసుకోవాలని ఎర పంటగా ఆముదం వేసుకోవాలని అంతర పంటగ ఖరీఫ్‌లో కంది రబిలో అలసంద వేసుకోవాలని మిత్రపురుగులను గుర్తించి విచక్షణ రహితంగా పురుగు మందులు వాడకుండా వేపకషాయం తక్కువ కాన్సంట్రేషన్ వున్న మందులను వాడి పర్యావరణాన్ని కాపా డాలని లింగాకర్షక బుట్టలను వాడి మగ పురుగు ఉధృతి తగ్గించాలని పంగళ కర్రలను ఉంచాలని తద్వారా పక్షులు పురుగులను తినివేస్తాయని పురుగు మందులను సాయంకాలం సమయంలో పిచికారి చేసుకోవాలని ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు.రబి పంటలను త్వరిత గతిన నమోదు చేయాలని ఇవైకెవై సి చేయాలనీ సిబ్బందిని ఆదేసించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయాధికారి శ్యాంసుందర్ గ్రామ రైతులు రైతుభరోసా కేంద్రముల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు



అనంతపురం, ఫిబ్రవరి 15, మనం బ్యూరో: 19న జరిగే పోలీస్ ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాట్లు చేయాలని అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు ఆదేశించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు బుధవారం అనంతపురం సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సి.ఐ లతో అయన సమావేశమయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు, తదితర ఏర్పాట్లపై చర్చించారు. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయం లోగా పరీక్షకు హాజరు కావాలన్నారు. మొబైల్స్, ఇతర డిజిటల్ పరికరాలను అనుమతించకూడదన్నారు. ప్రతి సెంటర్‌లో పోలీసు సిబ్బంది తో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీని వాసులు, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో రైల్వే డబ్లింగ్ పనులు... పలు రైళ్ల రాకపోకలు రద్దు..

- **రైల్వే స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహ నాయుడు**



ధర్మవరం, ఫిబ్రవరి 15, మనం న్యూస్: ధర్మవరం రైల్వే జంక్షన్ పరిధిలోని చిగిచెర్ల వద్ద రైల్వే డబలింగ్ పనులు జరుగుతున్నందున ఈ నెల 15 నుండి 22వ తేదీ వరకు అ రూటులో నడిచే రైళ్లను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు ధర్మవరం రైల్వే స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు తెలిపారు. బుధవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం డబ్లింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ధర్మవరం-అనంతపురం రూటులో నడిచే రైళ్లల్లో కొన్నింటిని పూర్తిగానూ, మరికొన్నింటిని పాక్షికంగాను రద్దు చేసినట్లు అయన తెలిపారు. గుంతకల్ నుండి హిందూపురం తిరిగే ప్యాసింజర్ రైలును రద్దు చేశామన్నారు. అలాగే గుంతకల్ నుండి తిరుపతికి వెళ్లే ప్యాసింజర్ రైలు కదిరి వరకే వెళుతుందన్నారు. అదే విదంగా బెంగళూరు-ధర్మవరం ప్యాసింజర్ ని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. కదిరిదేవరపల్లి నుండి తిరుపతి, తిరుపతి నుండి కదిరి దేవరపల్లికి తిరిగే రైలు కడప, తాడిపత్రి, గుత్తి మీదుగా వెళుతుందని తెలిపారు. ధర్మవరం నుండి నర్సాపూర్ వెళ్లే రైలు ధర్మవరం నుండి కాక కదిరి నుండి బయలు దేరుతుందన్నారు. అదేవిదంగా నర్సాపూర్ నుండి ధర్మవరంకు వచ్చే రైలు కదిరిలో నిలిచిపోతుందన్నారు. ధర్మవరానికి రాదన్నారు. ప్రయాణికులకు ఈ విదంగా అసౌకర్యం కలుగుతున్నందుకు తాము చింతిస్తున్నామన్నారు. అత్యవసరమైన రైల్వే పనులు ఉన్నందున ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కావున ప్రయాణికులు గమనించి సహకరించాలని అయన కోరారు.

# బట్టీలకు బలవుతున్న పచ్చని చెట్లు

- **కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు**



చిలమత్తూరు, ఫిబ్రవరి 15, మనం న్యూస్: ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది కానీ కొంత మంది మండలం లో తమ స్వార్థం కోసం పచ్చని చెట్లను తమ అవసరాల కోసం అక్రమంగా కలపను తరలిస్తున్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరాలని ఉద్దేశంతో అర్హులైన సొంతిల్లు లేని నిరుపేదకు సొంతింటి కల నెరవేరే విధంగా జగనన్న లేఔట్ లో పట్టాలిచ్చి గృహాలకు మంజూరు చేశారు.ఇదే అదునుగా గృహ నిర్మాణం కోసం వాడే మట్టి ఇటుకలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ డిమాండ్ అవకాశంగా ఎంచుకొని చాలామంది ఇటుక బట్టీలు వేయడం మొదలు పెట్టారు. ఇటుక బట్టీలకు చెరువులలోని మట్టిని అక్రమంగా ఏ అనుమతులు లేకుండా జెసిపిలు, ట్రాక్టర్ల సహాయంతో రాత్రికి రాత్రికి ఇటుక బట్టీలు వద్దకు చేర్చుకొని, ఇటుకను కాల్చటానికి ఇష్టారాజ్యంగా ప్రకృతి వనరులైన పచ్చని చెట్లను అడ్డంగా నరికి ఇటుకను కాల్చడానికి ఉపయోగిస్తున్నారు. ఈ ఉదంతమంతా చూస్తూ సంబంధిత అధికారులు మాత్రం చూచి చూడ నట్లు వ్యవహ రిస్తున్నారు.. ఈ వ్యవహారం సంబంధిత అధికారుల కను సన్నలలోనే జరుగుతుందా? లేదా తెలిసి తెలియనట్లు మిన్నకుండి పోతున్నారా?

అన్న విషయం మాత్రం అంతు పట్టడం లేదని ప్రజలు ఓపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రకృతి సంపద అయిన వనాలన్నీ ఎండమావులుగా మారి భవిష్యత్తులో వృక్షాలు అంటే ఏమిటి అనే విధంగా తయారవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి ఇటుక బట్టీల ఉదంతం మండల పరిధిలోని పలగలపల్లి పంచాయతీ నేసేవాండ్లపల్లి వద్ద చెరువులోను, చెరువు మరువ వద్ద,తిరుమల రాయుని గుట్ట వద్దా పరిసర ప్రాంతాలలో దాదాపు 15 ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకొని అక్రమంగా ధనార్జన చేసుకుంటున్నట్లు సమాచారం.ఐనా కూడా అటవీ శాఖ అధికారులు స్థానికంగా ఇటుక బట్టిలా వద్ద టన్నుల కొద్ది అక్రమ కలప ఉన్న పరీ వీక్షణ లేక విచ్చల విడిగా తరకించేస్తున్నరు..అటవీశాఖ అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పరివెక్షణ జరిపి కపన ను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనీ స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలసిన ఎమ్మెల్యే తిప్పేస్వామి



మడకశిర, ఫిబ్రవరి 15, మనం న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి,వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని బుధవారం విజయవాడలో మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మనం ప్రతినిధితో ఆయన ఫోన్లో మాట్లాడుతూ మడకశిర నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులు విషయమై మంత్రి దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగిందన్నారు. అదే విదంగా పార్టీ బలోపేతనికి తీసుకోవాల్సిన పాలు ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. తమ విన్నపాలను ఆలకించిన మంత్రి సానుకూలంగా స్పందించరన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతనికి తీసుకోవాల్సిన చర్యలపట్ల పలుసూచనలు సలహాలు ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైసిపి భూత్ కమిటీల ఇంచార్జీ డాక్టర్ స్వామిదినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



బళ్లారి, ఫిబ్రవరి 15, మనం ప్రతినిధి: సంత్,సేవాలాల్ 284వ జయంతిని బుధవారం నాడు నగరంలో లంబాడి కులస్తులు అత్యంత వేడుకలుగా నిర్వహించారు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ సేవలాల్, భావచిత్రాన్ని ఓపెన్ టాప్ జి వాహనంలో ఉంచుకొని నగరంలోని ప్రధాని వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించిన సేవాలాల్ జయంతిలో బళ్లారి గ్రామీణ విభాగం ఎమ్మెల్యే బి నాగేంద్ర పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల సంక్షేమం కోసం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని సంత్ సేవాలాల్ జయంతిని మరింత వేడుకలతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా పాలన విభాగం అధికారులు, వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న లంబాడి కులస్తులు మహిళలు భక్తి గీతాలతో జయంతిని ఆచరించారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



గార్లదిన్నె, ఫిబ్రవరి 15, మనం న్యూస్: మండలం పరిధిలోని కమీషనర్ కార్యాలయం నుండి కృష్ణాపురం మరియు కమలాపురం గ్రామాల్లో వ్యవసాయ కమీషనర్ కార్యాలయం గుంటూరు నుండి మద్దిలేటి, ఏడీఏ వెంకట్రాముడు ఈ పంట నమోదును పరిశీలించారు. మండలంలోని పరిధిలో నీ కృష్ణాపురం మరియు కమలాపురం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటల ఈ క్రాప్ బుకింగను బుధవారం ఆయన తనిఖీ చేసారు. రైతులందరూ తప్పకుండ వారు వేసిన పంటను ఆర్బీకే సిబ్బంది ద్వార ఈ పంట నామొదు చేస్కోవాలి అని కోరడం జరిగినది. కోరడం జరిగినది. అలాగే ఈ సంద్బంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ పప్పు శనగ రైతుల తో ప్రభుత్వం మద్దత్తు ధర 5335/- రూపాయలు ఇస్తోంది అనారు. మద్దతు అమ్ముకొనే రైతులు వారి ఆర్బీకే ను సంద్శించి రైతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆర్ బీ కే సిబ్బందీకి రైతులందరికీ ఈ క్రాప్ బుకింగ్ ఈ కేవైసీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ ఎ ఆమని మరియు ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## గమ్యం... గగనం...!

- **ఆగిన ప్రగతి రథం** • **సాంకేతిక లోపమే శాపం**
- **ప్రయాణికుల పోరాటం** • **ఇదేనా సురక్షిత ప్రయాణం**



ముదిగుబ్బ, ఫిబ్రవరి 15, మనం న్యూస్: ఆర్టీసీ ప్రయాణం సురక్షితం.. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి.. రాయితీలు పొందండి.. అంటూ ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఇస్తున్న బంపర్ ఆఫర్లు.. ఇలా ఆర్టీసీ అధికారులు ప్రతి బస్సులోనూ తాటి కాయ అక్షరాలతో లిఖించడం సాధా రణం. అని అధికారులు పదేపదే కులను ఆకర్షించడానికి చెబుతుంటారు. అయితే ఆచరణలో మాత్రం అవి అమలు కాకపోవడం మన దౌర్భాగ్యం...అయితే మంగళవారం రాత్రి జరిగిన ఘటన ఇందుకు బలం చేకూరుస్తోంది. జాతీయ రహదారిపై, ముదిగుబ్బ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ కి వెళ్లే దారి దగ్గర కదిరి డిపోకు చెందిన బస్సు సాంకేతిక లోపం తలెత్తడంతో ఆకస్మాత్తుగా ఆగిపోయింది. రాత్రి 8 గంటల ప్రాంతం లో ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు అవస్థలు వర్ణనాతీతం.. గత్యం తరం లేక బస్సు దిగి తమ పిల్లా పాపలతో, తమ వెంట తెచ్చుకున్న లగేజీ లతో రోడ్డుపైనే పొద్దు పోయే వరకు మరో బస్సు కోసం వేచి చూసే దుస్థి తిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ సమయంలో బస్సులు లేకపోవడంతో తమ పిల్లా పాపలు, లగేజి బ్యాగుల తో జాతీయరహదారిపై మరో ప్రత్యా మ్నాయం కోసం అచేతనంగా కూర్చుండిపోవాల్సివచ్చింది. ఓ వైపు చిన్నారుల ఏడుపులు, మరో వైపు మరో బస్సు కోసం ఎదురుచూపులు.. వెరసి ప్రయాణీకుల తిప్పలు. సుమారు గంట తర్వాత గాని మరో బస్సు తారసపడలేదు. ప్రయానణి కులను మరో బస్సులోకి డ్రైవర్ కండక్టర్ ఎక్కించడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.. ఈ విషయమై సిబ్బందిని విచారించగా బస్సు గేర్ బాక్స్ లో తలెత్తిన సాంకేతిక లోపమే అన్నారు.

# స్టిక్కర్ పార్టీని స్టిక్‌తో కొట్టండి

- జగన్ పని అయిపోయింది
- వైకాపా నాయకుల్లారా కాంగ్రెస్‌లోకి రండి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ తులసి రెడ్డి



కదిరి, ఫిబ్రవరి 15, మనం న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని అయిపోయిందని స్టిక్కర్ పార్టీని స్టిక్‌తో కొట్టండి అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ తులసి రెడ్డి అన్నారు, బుధవారం ఆయన కదిరి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షానవాజ్. సమన్వయకర్త నచ్చు బాలకృష్ణ యాదవ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో గాండ్ల పెంటలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారన్నారు, రైతులు మహిళలు నిరుద్యోగులు విద్యార్థులు ప్రతి ఒక్కరు జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందన్నారు, జగన్ పాలనలో రాష్ట్రం అప్పులు అవినీతి అరాచక లతో అవనీతి ఆంధ్ర ప్రదేశ్ గా ఉందన్నారు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్ తో ఇంటింటా చరవానిలకు అతికించాలని జగన్ నిర్ణయించడం హాస్యాస్పదమని జగన్కు ఓటుని భయం పట్టుకుందన్నారు, అందుకే వైకాపాలన స్టిక్కర్ పాలనగా మారిందని అని అన్నారు, వైకాపా నాయకుల్లారా రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నెరవేరాలంటే వైకాపా నాయకులందరూ కాంగ్రెస్లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కమిటీ అమలు చేస్తామని, రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని, వంటగ సిలిండర్ 500 రూపాయలకే సరఫరా చేస్తామని, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అమలు చేస్తామని, రాయలసీమ ఉత్తరాంధ్రలో బుందేల్ఖండ్ తరహాలో అభివృద్ధి ప్యాకేజీ అమలు చేస్తామని ఆయన అన్నారు, ప్రజలందరూ గుర్తించుకొని ఈ అవినీతి వైకాపా పాలనని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మేదర నాగభూషణ్, ఇమ్రాన్, హైదరవల్లి ,నాగేంద్ర , షౌకాత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన అమ్మ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్

సింగనమల, ఫిబ్రవరి 115 (మనం న్యూస్): మండల కేంద్రంలో నడవలేని స్థితి లో ఉన్న బోయ పోతన్న కు అమ్మ సంస్థ వ్యవస్థాపకులు తరిమెల ర మణారెడ్డి అండగా నిలిచారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులను ప రామర్శించారు. మూడు నెలల నిత్యావసర సరుకులను, మూడు బ స్తాల బియ్యం, భార్య. బాబుకు, పోతన్న కు దుస్తులు, దుప్పట్లు అంద జేశారు. రూ. 15వేల నగదు అందించి వారికి మనోధైర్యం నింపారు. వీటితోపాటు నివాసానికి అవసరమైన షెడ్ నిర్మాణం. వైద్య సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందిస్తానని హామీని ఇచ్చారు. ఆ కుటుంబానికి అమ్మ సంస్థ నిత్యం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## నీటి సమస్యను తీర్చిన సర్పంచ్

లేపాక్షి, ఫిబ్రవరి 15, మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజక వర్గం లేపాక్షి మండల పరిధిలోని శిరివరం గ్రామ పంచాయితీ బిసి కాలనీలో గత కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొనుచున్నారు.ఈ విషయం సర్పంచ్ నేత్రావతిశ్రీనివాసులు దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన సర్పంచ్ బోరు బావి వేయించి బిసి కాలనీ వాసుల నీటి సమస్యను తీర్చారు. కాలనీలో నీటి సమస్యను తీర్చినందుకు సర్పంచ్ నేత్రావతి శ్రీనివాసులు కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.సెక్రటరీ రామాంజనేయులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రామారావు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా ,పాడేరు నియోజకవర్గం ,చింతపల్లి మండలం బందబయలు గ్రామానికి చెందిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు సురగం రామారావు ఘత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం విషమించడంతో 14వ తేదీ సాయంత్రం వారి స్వగ్రామం బంధబయలు నంధు తుదిశ్వాస విడిచారు. మరణ వార్త విన్న ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు బందబయలు గ్రామంలో రామారావు యొక్క అంత్యక్రియల్లో పాల్గొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. దుఃఖంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జగ్గయ్యపేట అన్న క్యాంటీన్‌లో 190వ రోజు కొనసాగిన అన్న వితరణ

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, మనం న్యూస్: జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 190వ రోజు అన్న వితరణను కొనసాగింది. మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో బుధవారం వత్సవాయి మండలం భీమవరానికి చెందిన మాజీ ఎంపీటీసీ షేక్ సలీం పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి సలీం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త యువ నేత శ్రీరామ్ ధనుంజయ (చిన్నబాబు ) శ్రీరామ్ సాయి ప్రసాద్ తదితర నేతలు సలీంను అభినందించారు. అన్నప్రసాదాన్ని నేతలు స్వయంగా వడ్డించారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా గుత్తా సురేష్ కో ్రకూటి రాఘవ పద్మనాభని కుటుంబరావు తుమ్మల చైతన్య దుగ్గిరాల మహేష్ అట్లూరి వెంకటేశ్వరరావు గల్లా వైకుంఠేశ్వరరావు చెరుకూరి వెంకటేశ్వర్లు పెద్దబ్బాయి షేక్ షరీఫ్ కొ్రకుటి సైదులు తదితర నేతలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): రెడ్డిగూడెం మండల పరిధిలోని నల్లివలన నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడ్డిగూడెం, మైలవరం,ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో నల్లి వల్ల పంట దిగుబడి రాక దెబ్బతిన్న మామిడి తోటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం పరిశీలించింది. ఈ బృందం బుధవారం నాడు రెడ్డిగూడెం మండలంలో పర్యటించి మామిడి రైతులకు జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య మాట్లాడుతూ నల్లి వల్ల పంట దిగుబడి రాక పోవటంతో పాటు నల్లి బారి నుంచి పంటను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున మందులు పిచికారీ చేసి ఆర్థికంగా నష్టపోయారని నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలొ రైతు సంఘం యన్.టి.ఆర్. జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు, అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, రైతుసంఘం గంపలగూడెం మండల కార్యదర్శి గుంటుపల్లి వీరభద్రం, అధ్యక్షులు చెరుకు వీరారెడ్డి, కనుమూరు గ్రామానికి చెందిన మామిడి రైతు గరిగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ ఐ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

గాంధీనగర్, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): నగరంలోని రాఘవయ్య పార్క్ ఎదురుగా అగర్వాల్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌నుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి విడదల రజని ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరంలో అగర్వాల్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్టల్ ప్రారంభించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవకమైన మార్పులు తేవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశేషమైన కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఎంతో పేరుగాంచిన ప్రతిష్టాత్మక అగర్వాల్ ఐ హాస్పిటల్ నగరంలో ప్రారంభించడం శుభప్రదం అన్నారు. అగర్వాల్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ అగర్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దర్శనీయకమైన నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య రంగంలో వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నేత్ర సంరక్షణను సులభతరంగా, మెరుగ్గా సేవలందించడానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఆరు జిల్లాల్లో మా సేవలను విస్తరించామని రోజుకి 2000 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాబోయే రోజులలో ప్రపంచస్థాయి నేత్ర సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. రాబోయే మూడేళ్లలో 30 హాస్పిటల్స్ నిర్మించటానికి 500 కోట్లు పెట్టుబడుల తో ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలియజేశారు. 1957 సంవత్సరంలో ప్రారంభమైన అగర్వాల్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ నేడు ప్రపంచంలోని 10 దేశాల్లో 135 పైబడి హాస్పిటల్స్ ఏర్పాటు చేసి ఉత్తమ సేవలు అందిస్తుందని తెలిపారు.

## టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ




తాళ్లపూడి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): క్రమము తప్పకుండా మందులు, పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వారా టీబీ వ్యాధినుండి స్వస్థత పొందగలరని అన్నదేవరపేట పి.ఎచ్.సి డా.కరిష్మాబేగం తెలియజేశారు. ప్రధాన మంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శ్రీ న్యూలాండ్ లాబోరేటరి నిక్షయ్ మిత్ర 100 మంది టిబి రోగులను దత్తత తీసుకొని వారికి పోషకాహార కిట్లు అందచేశారు. జిల్లా లెప్రోసి ఎయిడ్స్ మరియు క్షయ నివారణాధికారిని డా.ఎన్. వసుంధర ఆదేశాల మేరకు మలకపల్లి టీ బి యూనిట్ పరిధిలోని అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి మందులు వాడుతున్న 26 మందికి న్యూట్రిషనల్ ఫుడ్ బాస్కెట్స్ అందజేసారు. ఈ కిట్లలో గోధుమ పిండి, కందిపప్పు, కోడిగుడ్లు, నుపప్పు, వేరుశనగ పప్పు వుండలు, చొడి పిండి, వంటి బలవర్ధకమైన ఆహార వస్తువులుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. షేక్ కరిష్మా బేగం రోగులకు ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పి స్వర్ణలత, ఎంపీహెచ్వో పి వీర్రాజు, ఎంపీహెచ్ఎస్ ఎస్ఎం భాషా, ఫార్మసిస్ట్ వంశీకృష్ణ, టీ బి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి భాగ్యలక్ష్మి, ఎంఎల్ ఏహెచ్ పిలు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాజమండ్రి, ఫిబ్రవరి 15 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి మీ సమస్యలు తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కల్లుగీత కార్మికులకు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం రాజమండ్రి నగర గౌడ, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులు వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో ఎంపీ భరత్ ను కలిసి తమ సమస్యలు ఏకరువు పెట్టారు. కల్లు అమ్ముకునేందుకు వెయ్యి గజాల స్థలాన్ని ప్రభుత్వపరంగా ఇప్పించాలని, నగర పరిధిలో నీరా యూనిట్ ద్వారా వందలాది గీత కార్మికుల జీవితాలు బాగుపడతాయని ఎంపీ భరత్ కు వారు వివరించారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేయాలని వారు ఎంపీని అభ్యర్థించారు. బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఒకటి ఒకటిన్నర దశాబ్దాల కాలంగా కల్లుగీత కార్మిక కుల వృత్తి నీరసించిపోతోందని, ప్రభుత్వాల ఆదరణ లేక ఎన్నో తరాల నుండి వస్తున్న కుల వృత్తిని విడిచిపెట్టి జీవనోపాధికి ఇతర రంగాల వైపు దృష్టి సారిస్తున్నారని అన్నారు. కుల వృత్తిని వదలలేకపోతున్న గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా కృషి చేయవలసిన బాధ్యత బీసీ నేతలందరిపైనా ఉందన్నారు. కల్లు నుండి వివిధ దేశాలలో అనేక రకాల ఉత్పత్తులు, ఔషధాలను తయారు చేస్తున్నారని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే కల్లుగీత కార్మికుల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని మార్గాని నాగేశ్వరరావు సూచించారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై ఎంపీ భరత్ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర గౌడ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు, కడలి వెంకటేశ్వరరావు, పామర్తి గోపాలరావు, మట్టా శేషు, మట్టా శ్రీను, గుత్తుల దుర్గారావు, మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, కట్టా శ్రీను, మార్గాని చంటి, వీర పండు, మార్గాని బుజ్జి, గేడి రాజు, గుత్తుల భాస్కర్, రాయుడు గణేష్, కాదా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



తాళ్లపూడి, 15 ఫిబ్రవరి (మనం న్యూస్): ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేయాలని తూర్పుగోదావరి జిల్లా అధ్య క్షులు దున్నా దుర్గారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాళ్లపూడి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ రాధికకు వినతిపత్రం బుధ వారం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యా యులు సమస్యల పరిష్కారానికి నోచుకోలేదు. విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. వారంలో రద్దు చేస్తామన్న సి పి ఎస్ పై ఏ నిర్ణయం తీసుకోలేదు. 11వ వేతన సవరణలోని అసంగతాలను తొలగించలేదు. 12వ వేతన సంఘాన్ని నియమించాలి. పెండింగులో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలి. ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. పని సర్దుబాటు పేరు మీద ఉపాధ్యాయులను 200 కి.మీ దూరంలో ఉన్న పాఠశాలలకు పంపించారు. బోధనకు ఇబ్బందిగా మారిన బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలి. 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుర్గారావుతో పాటు మండల శాఖ అధ్యక్షులు రఘువీర శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఎం శోభన్ బాబు, జి వి కె రాజు, నాని శంకరం, నాగరాటాలు, రాజారత్నం, బి ఏ ఎన్ మూర్తి, లక్ష్మిపతి తదితరులు ఉన్నారు.

## సీలేరు నదిలో పడవ మునిగి ఒకరు మృతి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): సీలేరు నదిలో నాటు పడవ మునిగి ఒకరు మృతి చెందారు. ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దుల్లోని స్పిల్‌వే గ్రామానికి చెంది నఘాసిరామ్ (60) నాటు పడవలో చేపల వేటకు వెళ్లాడు. తాను వెళ్ళిన పడవ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఘశిరామ్ మృతి చెందాడు. ఈ ఘటనపై బంధువులు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఘషీరామ్ ఖిల్ తన కుటుంబాన్ని చేపల వేటకు తీసుకెళ్లాడు. రోజూలాగే పడవలో నీటిలో చేపలు పట్టేందుకు వెళ్లారు. బోటు బరువు తగ్గి బోల్తా పడింది. ఘటనా స్థలంలో బోటులో ఉన్న ఘాశిరామ్ నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సీలేరు నది నుంచి ఘూషీరాం మృతదేహాన్ని వెలికితీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు.

## సీనియర్ టీడీపీ నాయకుడు గొ్రరెపాటికి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గొ్రరెపాటి శ్రీనివాసరావు భౌతికకాయాన్ని మంగళవారం రాత్రి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. నల్గొండ జిల్లా మట్టంపల్లి వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొ్రపాడు శ్రీనివాసరావు మృతి చెందిన విషయం తెలిసిందే .గొట్టుముక్కల గ్రామ తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ గా గొ్రరెపాటి శ్రీనివాసరావు పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆమె పేర్కొన్నారు. ఆయన పార్థివ దేహాన్ని తంగిరాల సౌమ్య సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, గ్రామ సర్పంచ్ రాజకుమార్ మరియు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన మండల నాయకులు

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణం,భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలసి మండల అభివృద్ధికి చేపట్టవలసిన పనుల గురించి వివరించారు. రెడ్డిగూడెం మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మరియు రెడ్డిగూడెం మండల సచివాలయ కన్వీనర్ భరత్ కుమార్ రెడ్డి, ఓబుళాపురం సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, శ్రీరాంపురం సొసైటీ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవ రావు , తోటకూర రవిబాబు బాబు రావు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు అడుగడుగునా బ్రహ్మరథం : ఎమ్మెల్యే మొండితోక

కంచికచర్ల, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): రాష్ట్రంలో జగన్ పరిపాలనకు బ్రహ్మరథం పడుతున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తెలిపారు. మండలంలోని పరిటాల గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మొండితోక మాట్లాడుతూ , ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనకు - అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు అడుగు అడుగున బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు, రాష్ట్ర అభివృద్ధిని - ప్రజల సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ వైయస్ జగన్ పరిపాలన చేస్తున్నారని, నాలుగేళ్ల పరిపాలనలో ప్రజల మనసుల్లో మంచి ముఖ్యమంత్రిగా ముద్ర వేసుకున్నారని, రాజకీయాలకు- పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వచ్చామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గత ఐదేళ్లు చేసిన అవినీతిని ప్రజలు మర్చిపోలేదని, ఇప్పుడు దుష్ట చతుష్టయంగా ఏర్పడి చేస్తున్న దుష్ప్రచారాన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు, మంచి మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాలువ నీరు వదలక రైతులకు చుక్కలు చూపిస్తున్న అధికారులు

### సాగునీరు కోసం రెండు గ్రామాల మధ్య పోరు

### దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నటుంది.. అధికారుల తీరు



వీణవంక, ఫిబ్రవరి 15 (మనం న్యూస్): మండలంలోని ఎలుబాక గ్రామంనుండి డిబిఎం-6 ఉప కాలువ ద్వారా కిష్టంపేట గ్రామం మీదుగా రెండు పాయలుగా దేశాయిపల్లి,కోర్కల్,నర్సింహులపల్లి గ్రామాలకు , మరో కాలువ ద్వారా సాగునీరు అచ్చంపల్లి,హిమ్మత్‌నగర్, శ్రీరాములపేట,కొండపాక గ్రామాల వరకు రైతులకు అందుతుంది. ప్రతి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు. లక్షలాది రూపాయలు వేతనాలు పొందుతూ సకాలంలో సాగునీరు ఇవ్వక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల తాము వేసిన పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి దాపురించిందని వాపోయారు. మంగళవారం కోర్కల్ గ్రామ రైతులు తాము వేసిన పంటలకు నీరు అందాలనే ఉద్దేశ్యంతో అచ్చంపల్లి వైపు వెళ్లే కాలువకు అడ్డుకట్ట వేయడంతో అక్కడే ఉన్న కిష్టంపేట గ్రామ రైతులు అడ్డుకోవడంతో ఇరుగ్రామాల రైతుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఇదంతా తెలిసిన కూడా కాలువలపై పర్యవేక్షించే అధికారులు ,పర్యవేక్షకుడు పొన్నాల లక్ష్మయ్య మాకెందుకులే అనే ధోరణిలో విధులు నిర్వర్తించకుండా కాలయాపన చేస్తున్నారు . సాగునీరు విడుదల చేయాలని రైతులు అడిగినందుకు లక్ష్మయ్య రైతులపై ఆగ్రహం వ్యక్తం చేశారని రైతులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడాలని రైతులు

## సైన్స్ పరిశోధనలే దేశాభివృద్ధికి కీలకం

### - దేశంలో ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు ఉత్తమ పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయి

### - తెలంగాణ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్





ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం బ్యూరో): ఇరవై ఒకటో శతాబ్ధిలో సైన్స్,టెక్నాలజీ రంగాల్లో పరిశోధనలే దేశాభివృద్ధికి కీలకమైన భూమికను పోషిస్తాయని తెలంగాణ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్‌సింగ్ అన్నారు. బుధవారం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ సైన్స్‌డే సెలబ్రేషన్స్ - 2023 పేరిట ''గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ '' అనే థీమ్‌తో నేషనల్ కౌన్సిల్ ఫర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనిషేక్ (ఐఎన్‌సీఎస్‌టీసీ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి సహకారంతో '' ఇన్‌స్పిరేషనల్ సైన్స్ లెక్చర్ సిరీస్ - 2023'' లో భాగంగా తొలి రోజు ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషనరేట్ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథనాన్ని పెంచేందుకు గత ఆరు సంవత్సరాల నుంచి జిజ్ఞాస విద్యార్థి కేంద్రక పరిశోధక ప్రాజెక్టుకు పోటీలను నిర్వహిస్తూ ప్రోత్సాహక బహుమతులను రాష్ట్ర స్థాయిలో అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు ఉత్తమ పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయని వెల్లడించారు. అనంతరం తొలిరోజు ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ లెక్చర్ ను హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి ఇవ్వగా రెండవ లెక్చర్‌ను సర్ సి.సి.రే. స్మారక ప్రసంగాన్ని హైదరాబాద్ నైపర్, కెమిస్ట్రీ అసోసియేషన్ ప్రొఫెసర్ పి. శంకరయ్య ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.వి.రెడ్డి, కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్, కెమిస్ట్రీ శాఖాధిపతి డాక్టర్ పి. రమేష్, అధ్యాపకులు డాక్టర్ ఎం. సుబ్రమణ్యం, డాక్టర్ శాంతికుమార్, శ్రీనివాస్, మహేష్, బాలకృష్ణ, భద్రునాయక్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సత్యవతి, వివిధ విభాగాల అధ్యాపకులు, యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మొదలైన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

### - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చేతుల మీదుగా వేడుకలు ప్రారంభం

### - ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన మంత్రి,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్ ఇతర ప్రజాప్రతినిధులు



వరంగల్, ఫిబ్రవరి 15, మనం బ్యూరో : ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మ ధినం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజం జాహి మీల్స్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకలను మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలు, కేసీఆర్ ఉద్యమం నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుతో పాటు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు వీక్షించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఉద్యమనేత ముఖ్య మంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించే వరకు కొట్లాడిన నేత, తెలంగాణను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఇంత గొప్పగా నిర్వహించడం పట్ల నన్నపు నేని నరేందర్ ను అభినందించారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడు తూ తెలంగాణా దిశ, దశను సీఎం కేసీఆర్ మార్చారన్నారు. ఒకవైపు సంక్షేమ ం, మరోవైపు అభివద్ధిలో తెలంగాణాను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపారన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచామని 3700 కోట్లతో ఈ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తున్నామన్నారు గతంలో సైతం నా ఎదుగుదలకు, నా గెలుపుకు కషి చేస్తా అన్నందుకు ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ మీద మాకున్న ప్రేమతో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాట చరిత్ర అందరికి తెలిసేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు.

# అభివృద్ధి అంటేనే కేసీఆర్

- నామాను మళ్ళీ గెలిపించుకోవాలి
- నామా సేవలు సమాజానికి మరింతగా కావాలి
- ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి
- ఎంపీ నామా క్యాంప్ కార్యాలయంలో 62 మందికి రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ
- కార్యక్రమంలో కూరాకుల, నల్లమల




ఖమ్మం, ఫిబ్రవరి 15 (మనం బ్యూరో) : రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను మళ్ళీ మూడోసారి సీఎంగా గెలిపించుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేసుకోగలుగుతా మని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బుధ వారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూ డెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా,కామేపల్లి తదితర మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆయా మండలాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూరాకుల, నల్లమల మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పథకం దేశంలోనే ఆదర్శవంతమై నదన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వారం ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో పేదలకు పెద్ద ఎత్తున చెక్కులు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. నామ లాంటి నాయకుడు మనందరికీ కావాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ నామను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధిని సాధించగలుగుతామని చెప్పారు. నామ నాయకత్వంలో పేదలకు నిత్యం ఏదో రూపంలో లబ్ధి చేకూరుతూనే ఉందన్నారు. నిత్యం పేదల గురించి ఆలోచించే నామ లాంటి నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కేసీఆర్ మళ్ళీ మూడోసారి సీఎం అయి తేనే మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతా యని, ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ రాకముందు ఖమ్మం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉందో ప్రతి ఒక్కరం ఆలోచించాలి... ఇంత అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం అభి వృద్ధికారకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పేదలు గురించి నిత్యం ఆలోచించే నామాను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించి, పట్టం కట్టి ఆశీర్వదించి, అండగా నిలవాలన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు గడిచిన కాలంలో ఎన్నడూ చూడలేదని, మళ్ళీ కేసీఆర్‌ను, నామాను గెలిపించుకుంటేనే రాష్ట్రం, జిల్లా మరింత పురోగతిని సాధిస్తుందన్నారు. నిత్యం, ప్రతి వారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పేదలకు పంపిణీ చేస్తున్నారని, ఇలా ప్రతి నెలా రెండు కోట్ల విలువైన చెక్కుల పంపిణీ జరుగుతుందని నల్లమల పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపా లాల్ , పార్టీ వైరా, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వర్లు, బాశబోయిన వీరన్న, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, కొణిజర్ల సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయ కులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఎర్రుపాలెం సొసైటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేశ్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని మండలం కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబురెడ్డి, పార్టీ నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు శిలివేరు సైదులు, పెద్దబీరవల్లి గ్రామ శాఖ కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు, రఘునాధపాలెం మండల నాయకులు ప్రొద్దుటూరు కోటిరెడ్డి, సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ళూరి హరీశ్, నామ సేవా సమితి నాయకులు రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్
- 10/10 సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్‌తో పాటు విహారయాత్రలకు అవకాశం కల్పిస్తాం
- 100 శాతం ఫలితాలపై దృష్టి సారించాలి
- పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితానికి ఓ మైలు రాయి



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 15, మనం న్యూస్: 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలంటే స్వయం ప్రణాళిక పాఠ్యాంశ పునశ్చరణతోపాటు పాటు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలికని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి గార్డెన్‌లో జిల్లాలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల వసతి గృహాల 893 మంది పదో విద్యార్థులకు జిల్లా వెనుకబడిన తరగతుల, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో రానున్న పదవ తరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రేరణ తరగతులు, భవిష్యత్ మార్గదర్శక తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ హాజరై జ్యోతిబాపూలే అంబేద్కర్ ల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రేరణ తరగతులు ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు కేవలం 41 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలంటే స్వీయ ప్రణాళికతోపాటు పాఠ్యాంశ పునశ్చరణ కీలకమని కలెక్టర్ సూచించారు. సమయం ఇంకా 41 రోజులు మాత్రమే ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పరీక్ష రాసి 'పదికి పది' గ్రేడ్ పాయింట్లు సాధించి, సత్తా చాటిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ నుండి గోల్ మెడల్‌తో జిల్లా కలెక్టర్‌గా తాను కూడా విద్యార్థులకు ఏదో ఒక మంచి ప్రదేశానికి విహారయాత్రకు వెళి గడిపేలా అవకాశం కల్పిస్తానన్నారు. ఈ ఏడాది పది పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల గడిచిన ఐదు సంవత్సరాల ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా చూడాలన్నారు. వాటి ద్వారా పరీక్షల్లో విద్యార్థులు తేలికగా ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వార్డెన్‌లను ఆదేశించారు. వసతి గృహాల్లో 100% ఫలితాలు సాధించేలా చేయాలని ఆదేశించారు. హాస్టల్లో సబ్జెక్టు ట్యూటర్లను నియమించుకోవాలని, అందుకు నిధుల కొరత ఏమీ లేదనన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఏ అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చు అని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్య జీవితానికి అత్యంత కీలకమని మహనీయులు అంబేద్కర్, పూలే ఆశయాల కనుగుణంగా విద్యార్థులు ముందుగా తమ లక్ష్య సాధనకు మార్గదర్శకులైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడంతో పాటు అందుకు అనుగుణంగా శ్రమించాలన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే విద్యను ప్రతి విద్యార్థి సాధించాలని కోరారు. 10వ తరగతి ప్రతి విద్యార్థి జీవితానికి ఓ మైల్ స్టోన్ లాంటిదని కలెక్టర్ అన్నారు. కష్టపడితేనే అనుకున్న బంగారు భవిష్యత్ ముందుంటుందన్నారు. బీసీ మరియు ఎస్సీ వసతిగృహాల విద్యార్థులను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో రాణించేలా కృషి చేయాలన్నారు. ప్రేరణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో కోరారు. అనంతరం ఎస్సీ, బీసీ వసతి గృహాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. అన్ని సబ్జెక్టుల నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఆయా సబ్జెక్టుల్లో ఉన్న విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్, బిసి సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్ జి, ఎస్సీ సహాయ సంక్షేమ అధికారి కే సుదర్శన్, బీసీ, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సగం సగం పనుల సాగదీతపై కలెక్టర్ ఆగ్రహం

- పట్టణ ప్రగతి సమీక్షలో అధికారులపై కలెక్టర్ అసహనం
- సమీకృత మార్కెట్లునిర్మాణం ఇచ్చిన షెడ్యూలు ప్రకారం పూర్తి చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్





భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (మనం ప్రతినిధి) : సమీకృత మార్కెట్లు నిర్మాణం సగం పనులు కాదు నూరు శాతం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ ఛైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజ నీరింగ్ అధికారులు, డిఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్ పెక్టర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు ఎందుకుజరగడం లేదని, భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్ ను ప్రశ్నించారు. కాంట్రాక్టరుతో ఏం సమస్య ఉంది. ఎందుకు పనులు జరగడం లేదు, ఆసక్తి ఎం దుకు తగ్గిందని, ఎందుకు చలనం లేకుండా పోయిం దని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లుతో పనులు చేపించుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్లదని, ఎందుకు చేపించుకోలేకపోతున్నారని, ఎన్ని రోజులు పనులు సాగదీస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల నుండి పనులు జరగడం లేదని కారణాలు చెప్పొద్దని పనులు జరగాలని చెప్పారు. సమస్యలుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీకృత మార్కెట్లునిర్మాణం ఇచ్చిన షెడ్యూలు ప్రకారం పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపాల్టీలలో సమీకృత మార్కెట్లు నిర్మాణం అత్యంత ప్రధానమని చెప్పారు. వైకుంఠధామాలకు రహదారి, విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలుండాలని చెప్పారు.వైకుంఠధామాలు నిర్వహణను నింరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మార్చి 5వ తేదీ నాటికి ఇల్లందు మున్సిపాల్టీలోఎఫ్ఎపి (ఫ్రీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంటు)లో గ్రీనరీ, మిషనరీ ఏర్పాటు కావాలని చెప్పారు. మణుగూరు, కొత్తగూడెంలలోఎఫ్ఎస్ఎపి పనులు ప్రారంభించాలని చెప్పారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాల్టీలలో చేపట్టినపనులను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందులలో బస్తీదవాఖాన పనులనుపూర్తి చేసి ఈ నెలాఖరు వరకు ప్రారంభించాలని చెప్పారు. బస్తీదవాఖానాలో సిబ్బంది కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలుపంపాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. బస్తీ దవాఖానాల్లో ఓపి సేవలు పెరగాలని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ గురించి ప్రస్తావిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేపించుకునే విధంగా చర్యలు చేపట్టాలనిచెప్పారు. కొత్తగూడెంలో 15, ఇల్లందులో 10, మణుగూరులో 10, పాల్వంచలో 5 తెలంగాణకు క్రీడా ప్రాంగణాలుఏర్పాటు చేయాల్సి ఉందని, రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని, గుర్తించినవి కూడా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. స్పోరట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆదాయం సమకూరాలని, నిర్వహణకు ఏజన్సీలను ఎంపిక చేసేందుకుటెండర్ ప్రక్రియ నిర్వహించాలని కొత్తగూడెం మున్సిపల్ డిఈకి సూచించారు. ప్రగతిమైదానంలో ఏర్పాటు చేసినపుట్బాల్, బాస్కెట్బాల్ కోర్టులకు బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్టీలో నర్సరీల్లో మొక్కలుపెంపకానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియనుసమీక్షించిన కలెక్టర్ నూరుశాతం జరగాలని, తక్కువ జరుగుతున్న వార్డుల్లో డస్ట్ బిన్లు పంపిణీ చేయాలని చెప్పారు.వ్యర్థాలు విక్రయాలు ద్వారా కొత్తగూడెం మున్సిపాల్టీ 2.80 లక్షలు, పాల్వంచ 3.32 లక్షలు, మణుగూరు 93 వేలు,ఇల్లందు 1.63 లక్షలు ఆదాయం సమకూరిందని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాల్టీలలో ప్రభుత్వ భూములు పరిరక్షణకుఐరన్ ఫెన్సింగ్ వేయాలని, భూముల పరిరక్షణపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందచేయాలని చెప్పారు.

రహదా రులచెంబడి నీళ్లు నిలవకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై మున్సిపల్ అధికారులు వేగం పెంచాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మి, పాల్వంచ ప్రత్యేక అధికారి డాక్టర్ పురందర్,పాల్వంచ, ఇల్లందు మున్సి పల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుష్వలి, పబ్లిక్వాల్త్ డిఈ శ్రీనివాస్, కొత్తగూడెం తహసిల్దారా మక్రిష్ణ, మున్సిపల్ డిఈలు, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన భారత అమ్మాయిలు

- టీ20 ప్రపంచ కప్‌లో వెస్టిండీస్‌పై విజయం



న్యూఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో మన భారత అమ్మాయిలు అదరగొట్టేశారు. గ్రూప్-బీలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన 119 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో భారత అమ్మాయిలు ఛేధించారు. షెఫాలీ వర్మ (28), హర్మన్ ప్రీత్ కౌర్ (33), రిచా ఘోష్ (44) పరుగులతో రాణించారు. తొలుత వెస్టిండీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో.. భారత్ ఆశలు సన్నగిల్లాయి. కానీ, మన అమ్మాయిలు అంత సులభంగా ఓటమిని అంగీకరించలేదు. విండీస్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ.. ఫైనల్‌గా జట్టుని గెలిపించారు.

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంపిక చేసుకున్న వెస్టిండీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 118 పరుగులు మాత్రమే చేయగలిగింది. తొలుత కెప్టెన్ హేలీ మాథ్యూస్ వెంటనే ఔట్ అవ్వడంతో.. విండీస్‌కి గట్టి దెబ్బ తగిలినట్టయ్యింది. అయితే.. ఆ తర్వాత వచ్చిన క్యాంప్‌బెల్(30)తో కలిసి స్టెఫనీ టేలర్ జట్టుని ముందుకు నడిపించింది. వెంటనే మరో వికెట్ పడకుండా వీళ్లిద్దరూ ఆచితూచి ఆడుతూ.. స్కోర్ బోర్డుని ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్‌కి ఈ ఇద్దరు 73 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఇక చివర్లో చెడియన్ (21), షబికా (15) పర్వాలేదనిపించడంతో.. వెస్టిండీస్ జట్టు గౌరవ ప్రదమైన స్కోరు చేయగలిగింది. భారత బౌలర్ల విషయానికొస్తే.. దీప్తి శర్మ మూడు వికెట్లు తీయగా, రేణుక సింగ్ పూజా వస్త్రాకర్ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లలో దీప్తి శర్మ మూడు వికెట్లు తీయడంతో, అంతర్జాతీయ టీ20ల్లో వంద వికెట్ల మైలురాయిని అందుకుంది.

ఇక 119 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ శుభారంభమే చేసింది. షెఫాలీ, స్మృతి కలిసి తొలి వికెట్‌కి 32 పరుగుల భాగస్వామ్యం జోడించారు. అయితే.. ఆ వెంటనే రెండు ఝలక్‌లు తగిలాయి. స్మృతి(10) ఔటైనా కాసేపటికే జెమిమా రోడ్రిగ్స్ (1) పెవిలియన్ చేరింది. దీంతో.. టీమిండియాపై ఒత్తిడి పెరిగింది. అప్పుడు హర్మన్ ప్రీత్ కౌర్ (33) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టుని ఆదుకోగా.. రిచా ఘోష్ (44) దుమ్ముదులిపేసి జట్టుని గెలుపు దిశగా పరుగులు పెట్టించింది. బ్యాటింగ్లో ఈ ఇద్దరు సమర్థవంతంగా రాణించడం వల్లే.. భారత్ విజయకేతనం ఎగరవేయగలిగింది. ఈ టోర్నీలో భారత్‌కి ఇది రెండో విజయం. ఇదివరకే పాకిస్తాన్‌పై టీమిండియా గెలుపొందిన విషయం తెలిసిందే!

## ఐసీసీ తప్పిదంతో అగ్రస్థానానికి టీమిండియా..

- తప్పును సరిదిద్దడంతో తిరిగి నంబర్ 1కు ఆసీస్



న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో 6 గంటల పాటు టీమిండియా అగ్రస్థానం ప్రస్థానం కొనసాగింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పొరపాటు కారణంగా భారత్ మూడు ఫార్మట్లలో నంబర్ వన్‌గా నిలిచింది. తప్పి దాన్ని సరిద్దిద్దిన ఐసీసీ.. తిరిగి ఆస్ట్రేలియాను అగ్రస్థానంలోకి తీసుకొచ్చి తమ అధికారిక వెబ్ సైట్‌లో పేర్కొన్నది. బుధవారం ఐసీసీ తన వెబ్‌సైట్‌లో టెస్టుల్లో భారత్‌ను అత్యుత్తమ జట్టుగా చూపించింది. దాంతో అన్ని ఫార్మట్లలో టీమిండియా నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నది. అయితే, జరిగిన పొరపాటును గ్రహించిన ఐసీసీ.. 6 గంటల తర్వాత మళ్లీ కొత్త ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. దీనిలో టీమిండియా మళ్లీ రెండవ స్థానంలోని వచ్చింది. ఈ పొరపాటు ఎలా జరిగింది..? ఎందుకు జరిగింది..? ఎవరు చేశారు..? అనే విషయాలపై ఐసీసీ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. భారత్ ప్రస్తుతం టీ 20, వన్డేల్లో నంబర్ 1గా ఉన్నది. టెస్టుల్లో నంబర్ 2 స్థానంలో ఉన్నది. ర్యాంకింగ్‌లో ఆస్ట్రేలియా 126 పాయింట్లతో అగ్రస్థానంలో టీమిండియా 115 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ తదుపరి మ్యాచ్ ఎల్లుండి ఢిల్లీలో జరుగనున్నది. ఈ మ్యాచ్‌లో ఇండియా గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంటే.. అప్పుడు టీమిండియా నంబర్ 1 గా మారుతుంది. అప్పుడు భారత్‌కు 121 పాయింట్లు, ఆస్ట్రేలియాకు 120 పాయింట్లు ఉంటాయి. ఈ ఏడాది జనవరి 18న కూడా ర్యాంకింగ్స్‌లో ఇదే పెద్ద తప్పు ఐసీసీ చేసింది. అయితే, ర్యాంకింగ్స్‌లో జరిగిన ప్రధాన లోపంపై ఐసీసీ అధికారిక ప్రకటన ఏదీ విడుదల చేయలేదు.

## ఆర్సీబీ కీలక నిర్ణయం..
## మహిళా జట్టుకు మెంటార్‌గా సానియా మీర్జా



న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ తొలి టోర్నీకి రంగం సిద్ధమైపోయింది. ఇప్పటికే ఫ్రాంచైజీలు, ఆటగాళ్ల వేలం, ప్రసార హక్కుల బిడ్లు అన్నీ ముగిశాయి. ఇక మార్చి 4వ తేదీ నుంచి పోటీల సందడి మొదలు కానుంది. ఈ క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకొంది. తమ మహిళల జట్టుకు మెంటార్గా భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జాను నియమించింది. ఈ మేరకు ఆర్సీబీ తన ట్విటర్ ఖాతాలో ప్రకటించింది. ఇటీవలే సానియా తన ప్రొఫెషనల్ టెన్నిస్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.సానియాను మెంటార్‌గా నియమించడంపై ఆర్సీబీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్ వి మేనన్ స్పందించారు. ''ఆర్సీబీ మహిళా జట్టుకు సానియా మీర్జాను మెంటార్‌గా నియమించడం గర్వంగానూ, ఆనందంగానూ ఉంది. కష్టపడేతత్వంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన ఆమె సరైన వ్యక్తిగా మేం భావించాం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మరీ ఈ స్థాయికి చేరింది. యువ తరానికి మార్గదర్శకంగా నిలిచే ఆమె మరింత మందిలో స్ఫూర్తిని రగిలించగలదు. కఠిన పరిస్థితుల్లో ఎలా రాణించాలనే విషయాలను యువ క్రికెటర్లకు మార్గనిర్దేశం చేయగలదు. అద్భుతమైన వ్యక్తిత్వం కలిగిన సానియా మీర్జా తప్పకుండా జట్టును ఉత్తమ పద్ధతిలో నడిపిస్తుందనే నమ్మకం ఉంది'' అని తెలిపారు.ఆర్సీబీకి మెంటార్‌గా నియమించడంపై సానియా మీర్జా ఆనందం వ్యక్తం చేసింది. ''ఆర్సీబీ మహిళా జట్టుతో కలవడం సంతోషంగా ఉంది. మహిళల ప్రీమియర్ లీగ్‌తో ఉమెన్స్ క్రికెట్ ఉన్నత శిఖరాలకు చేరడం ఖాయం. ఇలాంటి మెగా లీగ్‌ల వల్ల చిన్నారులు క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవడానికి మార్గమవుతుంది. మెంటార్‌గా బాధ్యతలు చేపట్టేందుకు ఉత్సాహంతో ఉన్నా. చాలా ఏళ్లుగా ఐపీఎల్‌లో ఆర్సీబీ క్రేజ్ ఉన్న జట్టు'' అని సానియా వ్యాఖ్యానించింది. భారత టాప్ మహిళా క్రికెటర్ స్మృతీ మంధానను రూ. 3.4 కోట్లు పెట్టి మరీ ఆర్సీబీ సొంతం చేసుకొంది. తమకు కేటాయించిన నిధుల్లో మూడో వంతు స్మృతీ కోసమే కేటాయించడం విశేషం. ఆర్సీబీ మహిళా జట్టుకు ప్రధాన కోచ్‌గా ఆసీస్‌కు చెందిన బెన్ స్వెయర్‌ను నియమించింది. ప్రస్తుతం స్వెయర్ న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టుకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నాడు.

## క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాలని షమీ అప్పుడు అనుకున్నాడు.. కానీ

### మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్



న్యూఢిల్లీ: జహీర్ ఖాన్, ఇర్ఫాన్ పఠాన్, ఆశిశ్ నెహ్రా.. వంటి ఫాస్ట్ బౌలర్ల తర్వాత భారత జట్టులో కీలకంగా మారిన పేసర్ మహమ్మద్ షమీ. జస్ప్రీత్ బుమ్రా వెలుగులోకి వచ్చేంతవరకు షమీదే అగ్రస్థానం. కుటుంబ సమస్యలతో పాటు ఫిట్‌నెస్, గాయాలు ఇబ్బంది పెట్టినా తన బౌలింగ్‌లో వాడి మాత్రం తగ్గలేదు. ఇలాంటి షమీ ఒకానొక దశలో క్రికెట్‌కు గుడ్బై చెప్పేద్దామని భావించాడట. కానీ, టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కలగజేసుకొని మద్దతుగా నిలవడంతో తన కెరీర్‌ను షమీ కొనసాగిస్తున్నాడని మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ వెల్లడించాడు.''ఐదేళ్ల కిందట 2018లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఫిట్‌నెస్ టెస్టు నిర్వహించాం. అయితే షమీ అందులో విఫలమయ్యాడు. నా గదికి రమ్మని ఆహ్వానించా. వ్యక్తిగతంగా ఇబ్బందులు పడ్డాడు. ఫిట్‌నెస్ పరంగానూ ప్రభావితుడయ్యాడు. మానసికంగా కాస్త కుంగుబాటుకు గురైనట్లు అనిపించింది. నేను వెంటనే అతడిని అప్పుడు కోచ్‌గా ఉన్న రవిశాస్త్రి దగ్గరకు తీసుకెళ్లా. 'రవి.. షమీ ఏదో చెప్పాలని అనుకుంటున్నాడు' అని అన్నా. అప్పుడు ఏంటని రవి అడగగానే.. నాతో షమీ ఏం చెప్పాడో అదే మళ్లీ చెప్పేశాడు. 'మరి నువ్వేం చేస్తావు? బౌలింగ్ చేయడం తప్ప నీకేం తెలుసు..?' అని మేం అన్నాం'' ''నువ్వు కోపంగా ఉండటంలో అర్థముంది. నీ చేతిలో బంతి ఉన్నప్పుడు ఇదే విధంగా ప్రవర్తించాలి. నువ్వు ఫిట్‌నెస్‌లో పూర్. ఇప్పుడు నీ దగ్గర ఉన్న కోపాన్ని నీ శరీరంలో నుంచి తీసేయ్. నిన్ను జాతీయ క్రికెట్ అకాడమీకి పంపుతాం. అక్కడే నాలుగు వారాలు ఉండు. ఇంటికి వెళ్లొద్దు' అని రవిశాస్త్రి చెప్పడంతో షమీ ఎన్సీఏకి వెళ్లిపోయాడు. దాదాపు ఐదు వారాల తర్వాత వచ్చిన షమీ 'సర్, నేను గుర్రం మాదిరిగా తిరిగి వచ్చా. ఇప్పుడు మీరు ఎంత దూరం పరుగెత్తమంటే అంత దూరం రన్ చేస్తా' అని నమ్మకంగా చెప్పాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిసారించడంతోనే ఇదంతా సాధ్యమైంది'' అని భరత్ అరుణ్ గుర్తు చేసుకున్నాడు. ప్రస్తుతం బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆసీస్‌పై తొలి టెస్టు మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి షమీ అబ్బురపరిచాడు. స్పిన్ పిచ్‌పై వికెట్లు తీయడం సులువైన విషయం కాదు.


## చాలా రోజుల తర్వాత 'లాంగ్ డ్రైవ్': విరాట్



న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో టెస్టు ర్యాంకింగ్స్‌లోనూ టీమ్‌ఇండియా అగ్రస్థానానికి దూసుకెళ్లింది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ప్రత్యేకంగా స్పందించాడు. దాదాపు ఐదేళ్ల తర్వాత ఢిల్లీలో టెస్టు మ్యాచ్ జరగబోతోంది. తాను పుట్టిన గడ్డపై టెస్టు ఆడనుండటం ఆనందంగా ఉందని కోహ్లి పేర్కొన్నాడు.''చాలాకాలం తర్వాత ఢిల్లీ స్టేడియం వైపు లాంగ్ డ్రైవ్ (సుదీర్ఘ ఫార్మాట్) వెళ్తున్నా. ఇది మాటల్లో వర్ణించలేని అనుభూతి. ఢిల్లీ పట్ల వ్యామోహ భావన కనిపిస్తోంది'' అని విరాట్ రాసుకొచ్చాడు. ఈ సందర్భంగా కారు డ్రైవ్ చేస్తున్న ఇమేజ్‌ను పోస్టు చేశాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో విరాట్ కోహ్లి (12) రాణించలేకపోయాడు. కొత్త బౌలర్ మర్ఫీ బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. సొంత మైదానంలో సెంచరీ సాధించి టెస్టుల్లో తన శతక నిరీక్షణకు తెరదించాలని భావిస్తున్నాడు.

## అప్పుడు సచిన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నాడు..

### టీమ్‌ఇండియా మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టన్




న్యూఢిల్లీ: దాదాపు 28 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా ఖాతాలో రెండో వన్డే ప్రపంచకప్ టైటిల్ పడింది. మిస్టర్ కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోనీ నాయకత్వం వహించగా.. ప్రముఖ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ మార్గదర్శకత్వంలోనే 2011లో ఆ ఘనతను భారత్ సాధించింది. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు ఇదే చివరి వరల్డ్ కప్ కావడం విశేషం. ఆరో ప్రపంచకప్‌లో సచిన్ చిరకాల వాంఛ తీరింది. 2003లో ఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ.. ఆసీస్ చేతిలో ఓటమితో రన్నరప్‌గా నిలిచింది. 2007లో ఘోరపరభావంతో భారత్ తీవ్ర విమర్శలపాలైంది. దీంతో 2008లో కోచింగ్ బాధ్యతలను చేపట్టిన గ్యారీ కిర్‌స్టన్ కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ప్రపంచకప్ సాధించేలా జట్టును సిద్ధం చేయడం గమనార్హం. కానీ, కోచ్‌గా తాను రావడం పట్ల సచిన్ మొదట్లో అసంతృప్తిగా ఉన్నట్లు గ్యారీ గుర్తు చేసుకొన్నాడు. సచిన్‌ను ఫామ్‌లోకి తీసుకురావడమే అతిపెద్ద సవాల్‌గా మారిందని కిర్‌స్టన్ వెల్లడించాడు.''అత్యుత్తమ ఆటగాళ్లు కలిగిన జట్టుకు కోచింగ్ బాధ్యతలు ఎలా నిర్వహించాలనే దానిపై తర్జనభర్జన పడ్డాను. అంతకుముందు జరిగిన ప్రపంచకప్‌లో ఘోర పరాభవంతో ఇబ్బంది పడిన జట్టును గాడిలో పెట్టడం సవాల్‌తో కూడుకున్నదే. నేను కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో జట్టులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఆనందంగా లేని ఆటగాళ్లలో మనోస్థైర్యం నింపాల్సిన బాధ్యత నాపై ఉంది. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరినీ అర్థం చేసుకోవాలి. ప్లేయర్ల ఫిట్‌నెస్‌ను కాపాడుతూనే ఉత్సాహంగా బరిలోకి దిగేందుకు సాయమందించాలి''''సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజ ఆటగాడికి శిక్షణ ఇవ్వడం అంత సులువేం కాదు. ఒత్తిడి కూడా అధికంగానే ఉంటుంది. అయితే, నేను కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో సచిన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా అనిపించింది. అప్పటికే సచిన్ తనదైన శైలిలో క్రికెట్‌నుఆస్వాదించలేకపోతున్నాడు. అలాగే త్వరలోనే ఆటకు వీడ్కోలు పలకాలని భావించాడు. అందుకే అతడితో కనెక్ట్ కావడం చాలా ముఖ్యం. ఇప్పటికే జట్టు విజయాల్లో సచిన్ కీలక పాత్ర పోషించాడు. అందువల్లే జట్టు ఇంతటి ఉన్నతస్థాయిలో ఉందనే విషయాన్ని సచిన్‌కు తెలియజేసేలా చేయాలని భావించా. దీంతో సచిన్ క్రికెట్‌ను ఆస్వాదించడం మళ్లీ ప్రారంభించాడు. అందుకు నేను సక్సెస్ అయినట్లే. ఎందుకంటే నేను కోచ్‌గా వచ్చిన తర్వాత జరిగిన తొలి వన్డే ప్రపంచకప్‌నే టీమ్‌ఇండియా సొంతం చేసుకొంది. ధోనీ వంటి కెప్టెన్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. భారత క్రికెట్ ఉన్నత శిఖరాలకు చేరడంలో అతడిదీ కీలక పాత్రే'' అని గ్యారీ కిర్‌స్టన్ తెలిపాడు.

## అది గొప్ప విజయం..
## సుమన్‌ను కొనియాడిన చిరంజీవి



ప్రముఖ నటుడు సుమన్ కమిట్‌మెంట్ ఏంటో ఆయన నటించిన చిత్రాలే చెబుతాయని చిరంజీవి కొనియాడారు. 10 భాషల్లో దాదాపు 500కిపైగా చిత్రాల్లో నటించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. సుమన్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి 45 సంవత్సరాలైంది. ఈ సందర్భంగా చిరంజీవి ఓ వీడియో ద్వారా సుమన్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ''మై డియర్ బ్రదర్ సుమన్.. నటుడిగా నువ్వు 45 ఏళ్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. నీ కమిట్‌మెంట్ ఏంటో నువ్వు నటించిన సినిమాలే చెబుతాయి. ఇంకా మరిన్ని సంవత్సరాలు లక్షలాది అభిమానులు, ప్రేక్షకులను ఇలానే అలరిస్తావని ఆశిస్తున్నా. ఈ నెల 16న బెంగళూరు వేదికగా జరగబోయే నీ ఈవెంట్ (సుమన్ 45 ఏళ్ల ప్రస్థానం పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న వేడుక) విజయవంతంకావాలని కోరుకుంటున్నా'' అని చిరంజీవి అన్నారు. 'నీచల్ కులమ్' (తమిళ్) సినిమాతో తెరంగేట్రం చేసిన సుమన్ 'ఇద్దరు కిలాడీలు'తో తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చారు. 'నేటి భారతం', 'సితార', 'బావ బావమరిది' తదితర విభిన్న కథా చిత్రాలతో 90ల్లో తిరుగులేని హీరోగా రాణించారు. కథానాయకుడిగా కొనసాగుతూనే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గాను తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా 'అన్నమయ్య', 'శ్రీ రామదాసు' లాంటి సినిమాల్లోని భక్తి ప్రధాన పాత్రలతో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

## ఆమె కనిపిస్తే కళ్లార్పకుండా చూస్తుంటా..
## తన మొదటి క్రష్ గురించి చెప్పిన చరణ్



టాలీవుడ్‌లో ఎప్పుడూ అభిమానులతో టచ్‌లో ఉండే హీరోల్లో రామ్ చరణ్ ముందుంటాడు. తన వ్యక్తిగత విషయాలు, సినిమాకు సంబంధించిన విషయాలను ఫ్యాన్స్‌కు షేర్ చేస్తుంటాడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భాగంగా అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పాడు. ఈ ఇంటర్వ్యూలో చరణ్ తన మొదటి క్రష్ గురించి మాట్లాడుతూ.. ''నాకు జూలియా రాబర్ట్స్ అంటే చాలా ఇష్టం. ఆమెను టీవీలో చూసినా, బిగ్ స్క్రీన్‌పై చూసినా అలా కళ్లు ఆర్పకుండా చూస్తూ ఉండిపోతాను. ఆమె నన్ను అంతగా ఆకర్షిస్తుంది. 'ప్రెట్టీ ఉమెన్' సినిమా నుంచి నేను ఆమెకు పెద్ద అభిమానిని అయ్యాను. అలాగే కేథరిన్ జెటా జోన్స్ కూడా ఇష్టం. ఆమె నటించిన సినిమాల్లో నేను మొదట చూసింది 'మార్క్ ఆఫ్ జోరో'. ఆ సినిమాలో తన నటన చూసి చాలా ఎంజాయ్ చేశాను'' అన్నారు.ఇక 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబుతో రామ్ చరణ్ సినిమా తీయనున్న సంగతి తెలిసిందే. ఈ రోజు ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పుట్టినరోజు సందర్భంగా చరణ్ ఆయన్ని కలిసి విషెస్ చెప్పాడు. ఆ ఫొటోను అభిమానులతో పంచుకుంటూ.. ''నా అభిమాన దర్శకుల్లో ఒకరైన బుచ్చిబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మీరెప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. త్వరలోనే సెట్‌లో మళ్లీ కలుద్దాం'' అని రాశారు.



## మనం సినిమా

## ఈ డార్లింగ్ అసలైన కింగ్..
## ప్రభాస్‌పై తమన్నా పొగడ్తలు



ఆతిథ్యమివ్వడంలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్. సినీ ప్రముఖులు నుంచి అభిమానుల వరకూ అందరికీ తన ఇంటి వంటకాలు రుచి చూపించడం ఆయనకు అలవాటు. తాజాగా మిల్కీ బ్యూటీ తమన్నా ఈ డార్లింగ్ ఆతిథ్యానికి ఫిదా అయ్యింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తలతో ముంచెత్తింది. ''ప్రభాస్‌కు చాలా మంది అభిమానులు ఉన్నారు. అతడు తన ఇంటికి వచ్చిన అతిథులను ఎలా చూసుకుంటారో దేశమంతా తెలుసు. ఆయన భోజనానికి పిలిస్తే అందులో కనీసం 30 రకాల వంటకాలు ఉంటాయి. డబ్బు గురించి ఆలోచించే వ్యక్తి కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే నిజంగా ఒక రాజు ఎలా ఉంటాడో ప్రభాస్‌ను చూస్తే తెలుస్తుంది. ఆయన్ని అభిమానులు ఎంతగా ఇష్టపడతారో అతడికి తెలియదు. అతడు అంత పెద్ద స్టార్ అయినా.. చాలా సాధారణంగా ఉంటాడు'' అంటూ ప్రభాస్‌పై ప్రశంసలు కురిపించింది తమన్నా. ఇప్పటికే ప్రభాస్ అతిథి మర్యాదలను పలువురు సినీతారలు మెచ్చుకున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, సూర్య, పూజా హెగ్డే, శ్రుతి హాసన్, శ్రద్ధా కపూర్ ఇలా చాలా మంది ప్రభాస్ ఇంటి వంటకాలు రుచి చూసి ఫిదా అయ్యారు. ఇక ప్రస్తుతం ఈ బాహుబలి స్టార్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఓం రౌత్ దర్శకత్వంలో 'ఆదిపురుష్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్' సినిమాలు చేస్తున్నాడు. షూటింగ్ తుది దశలో ఉన్న ఈ చిత్రాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

## రాజమౌళి నంబర్స్ దాకా వెళ్తాం..
## మహేశ్ మూవీపై అంచనాలు పెంచేసిన నిర్మాత



సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా (ఎస్ఎస్ఎంబీ28) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా కావడంతో దీనిపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాపై నిర్మాత సూర్యదేవర నాగ వంశీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చెప్పారు.''ఈ సినిమా అభిమానులు పెట్టుకున్న అంచనాలకు 'అల వైకుంఠపురములో' సినిమా అప్పుడు కూడా రాజమౌళి నంబర్స్ దాకా వెళ్లాం. ఇక మహేశ్ - త్రివిక్రమ్‌ల సినిమా మా అంచనాలను చేరుకుంటుందని ఆశిస్తున్నా'' అని చెప్పి నాగవంశీ ఈ సినిమాపై హైప్‌ను మరోసారి పెంచేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రానున్న ఈ సినిమా కోసం మహేశ్ బాబు అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో మహేశ్ సరసనపూజాహెగ్డే, శ్రీలీల నటిస్తున్నారు. పవర్‌ఫుల్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాకు తమన్ స్వరాలు అందిస్తున్నారు.

## ఆ సినిమా పోతుందని నాకు, త్రివిక్రమ్‌కు ముందే తెలుసు..



సాధారణంగా నిర్మాతలు అనే కాదు.. సినిమాలో పనిచేసినవారు ఎవరైనా తాము చేసిన సినిమా ఫ్లాప్ అంటే ఒప్పుకోరు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న జనరేషన్‌లో అయితే అస్సలు చేయరు. రిలీజ్ అయ్యిన ఒక్కరోజుకే సక్సెస్ సెలబ్రేషన్స్ చేస్తూ మా సినిమా అన్ని రికార్డులు సాధించింది. ఇన్ని కలెక్షన్స్ రాబట్టింది అంటూ చెప్పే నిర్మాతలను చాలామందిని చూసాం. కానీ నిర్మాతలయందు నాగవంశీ వేరు.. ఏదైనా ముక్కుసూటిగా చెప్పడంలో సూర్యదేవర నాగవంశీ ముందు ఉంటాడు. భీమ్లా నాయక్ సినిమా రిలీజ్ సమయంలో మొహమాటం లేకుండా ఏపీ ప్రభుత్వం గురించి సంచలన వ్యాఖ్యలు చేసి షాక్ ఇచ్చాడు. ఇక తన సినిమాల విషయంలో ఖచ్చితంగా ఉండే ఈయన సినిమా హిట్ అయినా ఫ్లాప్ అయినా ఒకే రకంగా స్పందిస్తాడు. ఇక తాజాగా నాగవంశీ నిర్మిస్తున్న చిత్రాలలో సార్ ఒకటి. ధనుష్ నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్స్‌లో పాల్గొన్న నాగవంశీ తన సినిమాల గురించి నిర్మొహమాటంగా చెప్పుకొచ్చాడు.మీ సినిమాల్లో ఏ సినిమా చూసి మీరు ముందే ఫ్లాప్ అవుతుందని అనుకున్నారు అన్న ప్రశ్నకు నాగవంశీ తడుముకోకుండా బుట్టబొమ్మ అని చెప్పుకొచ్చేశాడు. స్క్రిప్ట్ విషయంలో ఎంత కేర్ తీసుకున్నా కానీ మేకింగ్ చూసాకా బుట్టబొమ్మ ఫ్లాప్ అవుతుందని నాకు, త్రివిక్రమ్‌కు ముందే తెలుసు. మూడేళ్ళ క్రితమే ఈ మూవీ రైట్స్ తీసుకొని మంచి కథగా తీర్చిదిద్ది ప్రేక్షకులకు చూపించాలనుకున్నాం. కానీ ఆ సినిమా బయటికి రావడానికి ఇంత సమయం పట్టింది. ఒక పదహారేళ్ళ కొత్త అమ్మాయి కథను థియేటర్‌కు వెళ్లి చూడాలని ప్రేక్షకులు ఎవరు కోరుకోరు. మేకింగ్ అంతా అయిపోయి.. సినిమా రిలీజ్‌కు పదిరోజులు ఉంది అనగా సినిమా చూసిన త్రివిక్రమ్, నేను సినిమా ఫ్లాప్ అయ్యిందనే అనుకున్నాం.. కానీ, రిలీజ్ డేట్ ప్రకటించేసి ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టేసరికి ఏమీ చేయలేక థియేటర్‌లోనే సినిమాను రిలీజ్ చేశాము అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం నాగవంశీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## రీ-ఎంట్రీలో 'విమానం' ఎక్కుతున్న అందాల భామ!




దాదాపు రెండు దశాబ్దాల క్రితం 'అమ్మాయి బాగుంది' అంటూ అందరితో అనిపించుకుంది మీరా జాస్మిన్. ఆ తర్వాత బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, రాజశేఖర్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో చోటు దక్కించుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ, పెర్ఫార్మెన్స్ క్యారెక్టర్స్ కు ప్రాధాన్యమిచ్చిన మీరా జాస్మిన్ టాలీవుడ్‌కు దూరమై దాదాపు దశాబ్దం అయిపోయింది. అయితే గత కొంత కాలంగా తన రీ-ఎంట్రీ గురించి హింట్స్ ఇస్తూ ఉంది. గ్లామరస్ స్టిల్స్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సినిమారంగంలోని దర్శక నిర్మాతలకు తాను గ్లామర్ షోకూ రెడీ అని చెప్పకనే చెప్పింది. మొత్తానికి అమ్మడి పథకాలు ఫలించాయని తెలుస్తోంది.ఇవాళ మీరా జాస్మిన్ 40వ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమె 'విమానం' అనే సినిమాతో రీ-ఎంట్రీ చేస్తున్నట్టు జీ స్టూడియోస్ సంస్థ ఓ ప్రకటన చేసింది. ఆమె నాయికగా కె.కె. క్రియేటివ్ వర్క్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో సినిమా చేయబోతున్నట్టు తెలిపింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన సమాచారం ప్రకటించాల్సి ఉంది. మాధవన్ 'రన్' మూవీతో తమిళంలోనూ మీరా జాస్మిన్‌కు లక్షలాది అభిమానులు ఏర్పడ్డారు. అదే సమయంలో ఇటు తెలుగులోనూ 'గుడుంబా శంకర్, భద్ర' చిత్రాలలో నటించి పేరు తెచ్చుకుంది. నటిగా జాతీయ అవార్డునూ సొంతం చేసుకున్న మీరా జాస్మిన్ ఇప్పుడీ 'విమానం'తో ఇంకే హద్దులకు విహరిస్తుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.